జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 16, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## అమరావతి రైతులకు బాబు కౌలు బహుమతి

- రూ. 255 కోట్లు రైతుల అకౌంట్లలో జమ
- భూమిలేని నిరుపేదలకు నెలవారి పెన్షన్లు జమ
- రెండేళ్ల కౌలు చెల్లింపులను నిలిపివేసిన జగన్ సర్కారు
- అమరావతి రైతులు ఖుషీ
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బాబు



**అమరావతి,మహానాడు:** ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. వేలాదిమంది అమరావతి రైతులకు, ప్రభుత్వం చెల్లించాల్సిన కౌలు డబ్బులను, సంక్రాంతి రోజున వారి ఖాతాలో వేసి, రైతుల పెదవులపై చిరునవ్వులు పూయించారు. రాజధానిలో భూమిలేని నిరుపేదలకు చెల్లించే, నెలవారి పెన్షన్లు కూడా వారి ఖాతాల్లో జమ చేశారు. మిగతా.. 2లో

ఎందుకిలా

# జగన్‌కు ఏమైంది?

- ఆ సెక్యూరిటీ ఆఫీసర్ లేకపోతే లండన్ వెళ్లరా?
- కూతుళ్ల కంటే ఆ సెక్యూరిటీ అధికారే ఎక్కువా?
- సెక్యూరిటీ ఆఫీసర్ ఎవరుంటే ఏమిటి?
- అంటే జగన్‌కు లండన్ పర్యటన లక్ష్యం మరొకటుందా?
- గతంలో సొంతంగా లండన్‌లో కారులో వెళ్లారన్న ప్రచారం
- అనుకూల అధికారి ఉంటే పర్యటన రహస్యంగా ఉంటుందన్న వ్యూహంతోనే సెక్యూరిటీపై మెలిక?
- అయినా సెక్యూరిటీ ఆఫీసర్‌ను ఎవరిని నియమిస్తారో జగన్ ఆదేశిస్తారా?
- ఇటీవల మరో నాలుగైదు నెలల్లో కూటమి ప్రభుత్వం కుప్పకూలుతుందని జోస్యం
- ప్రజలు తనను ఓడించి తప్పు తెలుసుకుంటున్నారన్న వ్యాఖ్యలు
- జగన్‌కు ఏమైంది? ఎవరికయినా చూపించండంటూ సోషల్‌మీడియాలో పేలుతున్న వ్యంగ్యాస్త్రాలు

(మార్తి సుబ్రహ్మణ్యం)

జగన్‌కు ఏమైంది?..మాకు తెలియాలి!

అన్నియ్యను అలా వదలిలేయకండి.. ఎవరికన్నా చూపించండ్రా..

ఇవీ గత రెండు రోజుల నుంచి వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌నుద్దేశించి సోషల్‌మీడియాలో పేలుతున్న వ్యంగ్యాస్త్రాలు.

అధికారంలో ఉన్నప్పుడు జగన్‌పై పేలిన వ్యంగ్యాస్త్రాలు, చాలా కాలం తర్వాత మళ్లీ ఇప్పుడు తెగపేలుతున్నాయి. దానికి కారణం ఆయన చేస్తున్న వింత ప్రకటనలే. కొద్దిరోజుల క్రితం కూటమి ప్రభుత్వం మరో నాలుగైదు నెలల్లో కుప్పకూలిపోతుందని, పులివెందుల డీఎస్పీనుద్దేశించి హెచ్చరించారు. మళ్లీ ఇప్పుడు తాను ఫలానా సెక్యూరిటీ అధికారి తనతో రాకపోతే, తాను అసలు లండన్ వెళ్లేదిలేదని భీష్మించారు. అవే ఇప్పుడు జగన్ పాలిట వ్యంగ్యాస్త్రాలయ్యాయి.

లండన్‌లో ఉన్న తన కూతుర్ల వద్దకు వెళ్లేందుకు జగన్ కోర్టు అనుమతి కోరారు. అయితే పాస్‌పోర్టు వ్యవహారం ఆయన పర్యటనకు ప్రతిబంధకం కాగా, కోర్టు వారు ఆయనపై దయతలచి మినహాయింపు ఇచ్చింది. దానితో జగన్ లండన్ పర్యటనకు లైన్‌క్లియరయింది. ఆమేరకు 13న ఆయన లండన్ వెళ్లారు.

అయితే తన వ్యక్తిగత భద్రతా సిబ్బందిలో పనిచేస్తున్న ఏపీఎస్పీ బెటాలియన్ సహా కమాండెంట్ మహబూబ్ బాషాను పంపించాలని జగన్ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేయటం అందరినీ ఆశ్చర్యపరిచింది. పైగా ప్రస్తుతం ఉన్న సెక్యూరిటీతో తనకు లండన్ వెళ్లడం ఇష్టం లేదని, కోర్టుకు చెప్పడం విస్మయానికి గురిచేసింది. ఇప్పుడున్న సెక్యూరిటీతో తనకు లండన్ వెళ్లడం ఇష్టం లేదన్న జగన్.. అసలు సెక్యూరిటీ లేకుండానే లండన్ ఎలా వెళ్లారన్నదే ఆశ్చర్యంగా ఉందంటున్నారు.

“సీఎంగా పనిచేసిన వ్యక్తి తాను ఫలానా సెక్యూరిటీ అధికారి ఉంటేనే విదేశీ పర్యటనకు వెళతానని చిన్నపిల్లవాడి మాదిరిగా మారాం చేయడంతో.. జగన్ మానసిక పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు. ప్రజలు తన గురించి ఏం మాట్లాడుకుంటారో కూడా జగన్‌కు అర్థం కాకపోవడం విచారకరమ”ని ఓ సీనియర్ వైసీపీ ఎమ్మెల్సీ వ్యాఖ్యానించారు.

దానివల్ల జగన్ లండన్ వెళ్లి ఏం చేస్తున్నారు? రహస్యంగా ఎవరిని కలుస్తున్నారు? ఆర్థికపరమైన వ్యవహారాలు చక్కదిద్దుకునేందుకు వెళుతున్నారా? అందుకే తనకు నమ్మకస్తుడైన అధికారి కావాలని అడుగుతున్నారని ప్రజలు అనుమానించే ప్రమాదం లేకపోలేదని సీనియర్లు విశ్లేషిస్తున్నారు.

అయినా కూతుళ్లను పలకరించి, నాలుగురోజులు వారితో గడిపేందుకు వెళ్లే జగన్ తన వెంట ఏ అధికారి ఉంటే ఎందుకు భయపడాలి? అంటే ‘అంతకుమించిన’ రాచకార్యాలు, రహస్యాలు ఉంటేనే కదా భయపడాల్సింది? పైగా భార్యతోనే కలసి వెళుతున్నందున, ఇక సెక్యూరిటీ అధికారి ఎవరుంటే జగన్‌కు ఎందుకు? అంటే దీన్ని బట్టి జగన్ లండన్ పర్యటన లక్ష్యం మరొకటి ఉందా?

మరొక సెక్యూరిటీ అధికారి అయితే, జగన్ పర్యటన వివరాలు ఇంటెలిజన్స్‌కు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తుంటారు. కానీ తాను కోరుకున్న అధికారి ఉంటే, అలాంటి నివేదికలివ్వరన్న నమ్మకంతోనే తనకు ఫలానా అధికారి కావాలని అడిగారా? వంటి అనుమానాలు తెరపైకి వస్తున్నాయి.

నిజానికి గతంలో దావోస్ పర్యటనకు వెళ్లినప్పుడు కూడా, జగన్ పై అనేక అనుమానాలు తెరపైకి వచ్చాయి. ఆయన కొన్ని గంటలు సెక్యూరిటీకి అందకుండా మాయమయ్యాయని, ఆ సమయంలో ఒక హోటల్‌లో కొందరితో భేటీ అయ్యారన్న వార్తలు మీడియా–సోషల్‌మీడియాలో వచ్చిన విషయం తెలిసిందే. అప్పుడంటే ఆయనే సీఎం కాబట్టి, జగన్ లండన్ పర్యటన వివరాలు ఎవరికీ తెలిసే అవకాశం ఉండేది కాదు.

ఇప్పుడు ఆయన ఎమ్మెల్యే, మాజీ సీఎం హోదాలో వెళుతున్నందున జగన్ పర్యటన నిమిష నిమిషానికి ప్రభుత్వం–పోలీసులకు తెలిసే అవకాశం ఉంటుంది. అందుకే ప్రభుత్వం కేటాయించిన అధికారి కాకుండా, తనకు నమ్మకస్తుడైన బాషానే కావాలని కోర్టులో పిటిషన్ వేసినట్లు కనిపిస్తోందన్న చర్చ రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది.

అయితే ఇక్కడ తాను లండన్ వెళ్లే ఐదురోజుల ముందు.. తనతోపాటు బాషాను సెక్యూరిటీ అధికారిగా పంపించాలని ఐజి ఇంటెలిజన్స్‌కు ఒక వాట్సాప్ మెసేజ్ పంపించటమే విచిత్రం. నిజానికి ఎల్లోబుక్ నిబంధనల ప్రకారం.. ఒక ఎమ్మెల్యేకి సెక్యూరిటీ అధికారిని విదేశాలకు పంపించడం కుదరదు. పోనీ జగన్ జడ్ ప్లస్‌లో ఉన్నందున.. ఆయన తన విదేశీ పర్యటన వివరాలతో కూడిన దరఖాస్తును ప్రభుత్వానికి పదిహేనురోజుల ముందు పంపించాలి.

రాష్ట్ర ప్రభుత్వం దానిని కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపిస్తుంది. కేంద్రం దానిని ఆమోదిస్తే, జగన్ వెళ్లాలనుకున్న లండన్ ఎంబసీకి ఆయన పర్యటన సమాచారం ఇస్తుంది. అప్పుడు లండన్ పోలీసులే జగన్



రక్షణ బాధ్యత తీసుకుంటారు. అంతే తప్ప ఆయనకు ప్రత్యేకించి సెక్యూరిటీ అధికారిని ఇవ్వరు. విదేశాల నుంచి వచ్చే ప్రముఖులకు సైతం, ఇదే పద్ధతి అమలులో ఉంటుంది. వారు మన దేశానికి వచ్చే సందర్భంలో, వారి సెక్యూరిటీ బాధ్యత మనదే తప్ప, వారి వెంట అధికారులు రారు. అమెరికా అధ్యక్షుడి ఒక్కరికే అపరిమతమైన భద్రత వెంట ఉంటుంది. జడ్ ప్లస్‌లో ఉన్న జగన్ ఆమేరకు దరఖాస్తు పెట్టుకుంటే, ఆయనకు ఒక డీఎస్పీని కేటాయిస్తారు. అది కూడా లైజనింగ్ కోసమే. ఆ డీఎస్పీ అధికారి విదేశాలకు వెళ్లినప్పుడు, తనతో గన్ తీసుకువెళ్లడం కుదరదు. ఇప్పుడు జగన్ సాధారణ ఎమ్మెల్యే అయినప్పటికీ, జడ్ ప్లస్‌లో ఉన్నందున.. ఆయన దరఖాస్తు చేసుకుంటే డీఎస్పీ స్థాయి అధికారిని కేటాయిస్తారు. అలాగని తప్పనిసరిగా ఇవ్వాలన్న నిబంధన ఏదీ లేదు. ప్రస్తుత ం జగన్‌కు జార్జి అనే డీఎస్పీ అధికారి సెక్యూరిటీ ఆఫీసర్‌గా ఉన్నుటికీ, గతంలో తాను సీఎంగా ఉన్నప్పుడు తన వద్ద పనిచేసిన బెటాలియన్ అధికారి మహబూబ్ బాషా కావాలని పట్టుపట్టడమే వింత.అసలు సదరు బాషా అనే అధికారి, ఇప్పుడు జగన్ సెక్యూరిటీ బృందంలో లేరు. ఆయన తిరిగి అనంతపురం బెటాలియన్‌కు వెళ్లిపోయారు. ఎల్లో బుక్ నిబంధ నలు తెలుసుకోకుండానే, తన సైన్యాన్ని మొత్తం తనతో పంపాలన్నట్లు జగన్ డిమాండ్ చేయటంపై, పోలీసు వర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.

పైగా నిబంధనల ప్రకారం.. తనకు ఫలానా అధికారిని కేటాయించాలని కోరే హక్కు, జగన్‌కు లేదని స్పష్టం చేస్తున్నారు. అసలు జగన్ తనను ఫలానా అధికారిని పంపాలన్న దరఖాస్తును, మిగతా.. 2లో

## బీఆర్ఎస్.. బీ ఆర్ఎస్ఎస్..

- స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా మాట్లాడే వారిపై చర్యలు తీసుకోవాలి...
- మోహన్ భాగవత్‌పై మోదీ చర్యలు తీసుకుంటారా?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఢిల్లీ,మహానాడు:** బీఆర్ఎస్ అనేది బీ ఆర్ఎస్ఎస్ అని, ఆర్ఎస్ఎస్ ఐడియాలజీతో వెళ్లేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీజేపీ చేసే ఆరోపణలనే తెలంగాణలో బీఆర్ఎస్ చేస్తోందని ఆయన విమర్శించారు. ఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో బుధ వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ చెప్పినట్లు ఆర్ఎస్ఎస్‌తో తమది సిద్ధాంతపరమైన వైరుధ్యమన్నారు. (ఐడియా లాజికల్ డిఫరెన్సెస్) స్వాతంత్ర్యం కోసం ఆర్ఎస్ఎస్ ఏ పోరాటం చేయలేదని, వారెవరూ ఎటువంటి త్యాగాలు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యం గురించి ప్రశంసించేందుకు, చెప్పేందుకు వారు సిద్ధంగా లేరని



సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్ల వాస్తవ సిద్ధాంతమే అదని, మోహన్ భాగవత్ (ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్) అదే చెప్పారని, స్వాతంత్ర్య పోరాటంతో వాళ్లకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, నేతలు త్యాగాలు చేసి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని, దేశాన్ని ముందుకు నడిపించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రాహుల్ గాంధీ చెప్పారని మిగతా.. 2లో



## వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్

- వన్ ఫ్యామిలీ వన్ ఎఐ నేర్చుకోవాలి
- అన్ని వ్యవస్థలు గాడిలో పెడతాం
- అందరికీ న్యాయం చేస్తాం
- తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లె స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**నారావారి పల్లె,మహానాడు:** ప్రజలు సంక్రాంతి పండుగ జరుపుకోవడానికి వారి సొంత గ్రామాలకు వస్తున్నారు. ఇది మంచి సంప్రదాయంగా మారుతోంది. ప్రతి ఇల్లు, గ్రామం ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047 తయారు చేశాం. గతంలో సమైక్యాంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు నేను పిలుపునిచ్చిన విజన్ 2020 ద్వారా దేశంలో అధిక పర్ క్యాపిటా ఇన్కమ్ పొందే విధంగా తెలంగాణా రాష్ట్రం తయారైంది

ప్రపంచం మొత్తంలో కూడా తెలుగు వాళ్ళు ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే వారుగా ఎదుగుతున్నారు. అలాగే ప్రపంచం మొత్తంలో తెలుగు వారు గొప్ప ఎంటర్ ప్రేన్యుర్ కు చిరునామాగా మారుతున్నారు అంటే గతంలో నేను చేసిన విజన్ , అడ్వాన్స్ టెక్నాలజీ లను ఉపయోగించడం.

వెల్తీ, హేల్తీ, హ్యాపీ సొసైటీ కోసం స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047 తయారు చేశాం. అందుకోసం ప్రభుత్వం పనిచేస్తోంది. వ్యక్తి ఆనందంగా ఉండాలి, కుటుంబం ఆనందంగా ఉండాలి, సమాజం కూడ ఆనందంగా ఉండాలి. అన్ని వర్గాలను అభివృద్ధి పరచేందుకు సూపర్ 6 పథకాలు మిగతా.. 2లో



## మహా కుంభ మేళా

సంక్రాంతి నుండి శివరాత్రి వరకు

3లో




హర్యానా బీజేపీ అధ్యక్షుడిపై సామూహిక అత్యాచార కేసు 03



తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంలో బలమైన వాదనలు వినిపించాలి 03



అందరికీ అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తాం 04



కేటీఆర్‌కు ‘సుప్రీం’ షాక్ 04

## ‘స్కిల్’ కేసులో బాబుకు ఊరట

- ఆయన బెయిల్ రద్దుచేయాలన్న పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు
- కేసు విచారణకు సహకరించాలని ఆదేశం

**ఢిల్లీ,మహానాడు:** స్కిల్ డెవలప్ మెంట్ కేసులో సీఎం చంద్రబాబు నాయుడు కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయన బెయిల్ రద్దు చేయాలంటూ గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఇప్పటికే చార్జిషీట్ దాఖలైన నేపథ్యంలో, తాము కల్పించుకోలేమని పేర్కొంది.

అయితే, అవసరమైన సందర్భంలో విచారణకు సహకరించాలని సీఎం చంద్రబాబునాయుడు తరఫు లాయర్ కు సూచించింది. ఈమేరకు జస్టిస్ బేలా ఎం త్రివేది ఆధ్వర్యంలోని సుప్రీం బెంచ్ బుధవారం తీర్పు వెలువరించింది.

వైసీపీ హయాంలో నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు పై స్కిల్ డెవలప్ మెంట్ కేసు నమోదు చేసి జైలుకు పంపిన విషయం తెలిసిందే. ఈ కేసులో జైలుకు వెళ్లిన చంద్రబాబు నాయుడుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో బాబు




జైలు నుంచి బయటకు వచ్చారు.

దీనిపై వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ కేసులో చార్జిషీట్ కూడా దాఖలైన నేపథ్యంలో బెయిల్ రద్దు పిటిషన్‌ను పరిశీలించలేమని తిరస్కరించింది. మిగతా.. 2లో

## రివర్స్ ఆస్మాసిస్ (ఆర్ఓ) నీటి ప్రమాదాలు

(కొల్లి మధు)

కొన్ని నెలల పాటు రివర్స్ ఆస్మాసిస్ (RO) నీటిని తీసుకోవడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు ఏర్పడ వచ్చని WHO హెచ్చరించింది. రివర్స్ ఆస్మాసిస్ నీటిని తాగడం వల్ల శరీరానికి ఎక్కువ హాని కలుగుతుందని, పంపు నీటిలో కనిపించే చాలా కలుషితాల కంటే వేగంగా ఉంటుందని శాస్త్రీయంగా నిర్ధారించబడింది. నీటిని శుద్ధి చేయడానికి రివర్స్ ఆస్మాసిస్ (RO) వ్యవస్థలు విస్తృతంగా వాడుకలో ఉన్నాయి. RO వాటర్ మిగతా.. 2లో



జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 16, జనవరి 2025 ||

## బీఆర్ఎస్.. బీ ఆర్ఎస్ఎస్..



మొదటి పేజీ తరువాయి..
సీఎం వివరించారు. స్వాతంత్ర్యానికి విరుద్ధంగా ఎవరైనా మాట్లాడితే వారిపై చట్టపరమైన విచారణ చేయాలని, ఆ క్రమంలోనే మోహన్ భాగవత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ వాళ్లు తప్పుడు ఆరోపణలు చేయడంలో దిట్టలని, అందుకే తాము భారతీయ ఝూటా (అబద్ధాలు) పార్టీ అంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ చెబుతున్న విషయాలపై ఎక్కువ దృష్టి పెట్టాల్సిన పని లేదని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మోహన్ భాగవత్‌తో ఉన్నారా లేక దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన లక్షలాది వెంట ఉన్నారా అనేది స్పష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు కాంగ్రెస్ పై ఆరోపణలు చేస్తూ స్వాతంత్ర్యం విషయంలో మోహన్ భాగవత్ మాట్లాడిన అంశాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మోహన్ భాగవత్‌పై చర్యలు తీసుకుంటారా లేదా దేశ ప్రజలకు స్పష్టం చేయాలని సీఎం డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ నుంచి తాము నేర్చుకోవాల్సింది ఏం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో చట్టం తన పద్ధతిలో నడిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని స్పష్టం చేశారు. ఎక్కడైనా, ఎవరిపైనైనా దాడులు జరిగితే పోలీసులు చర్యలు చేపడతారని, శాంతి భద్రతల సమస్య తలెత్తితే పోలీసులు జోక్యం చేసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేశారని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం హయంలో పోలీసులతో కలిసి బీఆర్ఎస్ వాళ్లు కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేశారని, తాము అలా చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎక్కడైనా తప్పు జరిగితే దానిని సరిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఎం అన్నారు.

### దేశ ప్రజల ప్రయోజనాలకు వేదిక...

ఏఐసీసీ నూతన కార్యాలయం దేశ ప్రజల ప్రయోజనాలకు వేదిక కాబోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. దేశ ప్రగతి కోసం ప్రణాళికలు సిద్ధం చేసే కార్యాలయాన్ని కాంగ్రెస్ నిర్మించుకుందన్నారు. ఈ కార్యాలయం నుంచే దేశాన్ని బలమైన, శక్తిమంతమైన దేశంగా మార్చడానికి ప్రణాళికలు రచిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ద్వారా దేశానికి రాజ్యాంగాన్ని అందించిందన్నారు. ఆ రాజ్యాంగ స్ఫూర్తితో పేద ప్రజలు.. ముఖ్యంగా ఆదివాసీలు, దళితులు, బలహీన వర్గాలు, మైనారిటీల సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడుతోందని సీఎం తెలిపారు. 140 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఇన్ని సంవత్సరాల తర్వాత సొంత కార్యాలయాన్ని నిర్మించుకుందన్నారు. ఇన్ని సంవత్సరాలు దేశాన్ని నడిపించిన కాంగ్రెస్ పార్టీ ఎంత నిస్వార్థంగా ఇన్ని రోజులు ప్రజలకు సేవలు అందించిందనేందుకు ఇదే నిదర్శనమన్నారు. 140 సంవత్సరాలు ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆర్థిక స్థితిగతులను, 40 ఏళ్ల భారతీయ జనతా పార్టీ, ఇతర ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో దేశ ప్రజలందరికీ తెలుసని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ నూతన కార్యాలయం నుంచే దేశాన్ని ఇరవై ఒకటో శతాబ్దంలో ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలో ప్రణాళికలు రూపొందుతాయని సీఎం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించుకున్న రోజు దేశ ప్రజలకు పండగ రోజని, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీ ఒక అద్భుతమైన కార్యాలయాన్ని నిర్మించుకొని ప్రారంభించుకున్న రోజని సీఎం అన్నారు.

## వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్




మొదటి పేజీ తరువాయి..
అమలు చేస్తున్నాం.

అన్ని రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో 4 వేలు, 6 వేలు, 10 వేలు , 15 వేలకు సామాజిక భద్రత పెన్షన్లను పెంచి ఇస్తున్న రాష్ట్రంగా మన రాష్ట్రం ఉంది.నెలకు 64 లక్షల పెన్షన్లు ఇస్తున్నాం. 33 వేల కోట్లు సంవత్సారానికి ఖర్చు చేస్తున్నాం. ప్రతి నెల మొదటి తేది నాడు పెన్షన్ ఇస్తున్నాం

ఐవి ఆర్ ఎస్ టెక్నాలజీ ఉపయోగించి ఫీడ్ బ్యాక్ పరిశీలిస్తే భారత దేశంలోనే ప్రజలకు అత్యంత సంతృప్తికారంగా అందిస్తున్న విధానంగా మన రాష్ట్ర పెన్షన్ విధానం ఉంది.

-199 అన్నా క్యాంటీన్ల ద్వారా పేదవారికి 5 రూపాయలకే భోజనం అందిస్తున్నాం. భవిష్యత్తులో ప్రతి నియోజక వర్గంలో ఒక అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. దీపం నేనే ప్రారంభించ. ఇప్పుడు దీపం 2 క్రింద సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ లు అందిచడంలో భాగంగా ప్రస్తుతం ఒక గ్యాస్ సిలిండర్ అందించాం.. మిగిలినవి కూడా ఆయా సమయాల్లో అందిస్తాం.. పైప్డ్ గ్యాస్ అమలుకు పరిశీలిస్తున్నాం త్వరలో శ్రీకారం చుడతాం

పండుగ కానుకగా ఉద్యోగులు, పోలీసులు చిన్న కంట్రాక్టర్ లకు ఎప్పుడు నుంచో పెండింగ్ లో పలు అంశాలకు సంబందించిన రూ. 6700 కోట్లు విడుదల చేసాం. కేసరి మొన్న ఇచ్చింది దాంట్లో పోలవరం నిర్వాసితులకు ఏడు సంవత్సరాల నుండి పెండింగ్ ఉన్న 996 కోట్లు ఇచ్చాము, 125 కోట్లు సిఎం రిలీఫ్ కింద విడుదల చేశాం

4,56,000 మందికి సంబంధించిన ధాన్యం కొనుగోలు పెండింగ్ బకాయిలు ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలో 6,655 కోట్లు విడుదల చేశాం. పాత బకాయిలు 1600 కోట్లు ఉంటే వాటిని కూడా విడుదల చేశాం.

ప్రభుత్వం నిబద్దతో పనిచేస్తోంది. ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా 2 లక్షల 8 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఫౌండేషన్, ప్రారంభోత్సవాలు జరిగే పరిస్థితి మన రాష్ట్రంలో ఉంది ఇది ఒక చరిత్ర. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం తో ప్రజలకు మంచిగా అన్ని రంగాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నాం

పేదవాళ్ళు పేద వాళ్ళు గా ఉండకూడదనే ఉద్దేశం తో పీ4 పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్, పార్టనర్ షిప్ విధానం తీసుకుని వస్తున్నాం. జీవితంలో అభివృద్ధి చెందిన వాళ్ళు తమ తోటి ప్రజలను కూడా అభివృద్ధి అయ్యేలా తమ పూర్తీ సహకారం అందించాలి. అప్పుడు అందరు ఆనందంగా ఉంటారు. సమాజం బాగుటుంది. దాని కోసం నేను పనిచేస్తున్నాను.

కుప్పం, నారావారి పల్లి 3 సచివాలయాలు ఒక పైలట్ ప్రాజెక్టు గా చేసుకుని ప్రభుత్వం అందించే కార్యక్రమాలను అమలు చేసి వీరి జీవన ప్రమాణాలు మార్చే విధంగా పని చేసే విధంగా ప్రణాళిక చేస్తున్నాం. ఈ ప్రాంతంలో 33 హ్యాబిటేషన్లు ఉన్నాయి. 2560 ఇల్లు, 5200 జనాభా ఉన్నారు.

ప్రజలను ఒక ఆస్తి గా ఉపయోగించుకుని వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి పాడి పరిశ్రమ పంటలు చేయడం. ప్రతి ఇంటికి ఒక ఎంటర్ ప్రేన్యూర్ ని తయారుచేయడం.

ఇక్కడ ఉన్న 35 మరుగు దొడ్ల నిర్మాణం , 137 మందికి ఎన్టీఆర్ భరోసా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరిస్తున్నాం , 286 మందికి ఇల్లు లేవని వారికి సంవత్సరంలో ఇళ్ళ కట్టిస్తాం. గ్యాస్ కనెక్షన్ లు 286 మందికి ఇస్తాం.. అదే విధముగా గ్యాస్ పైప్ లైన్ సౌకర్యం కల్పించడం కి చర్యలు చేపడతాం, 24 గంటలు నీరు వచ్చే విధం వాటర్ ట్యాప్ కనెక్షన్లు ఇస్తాం. పిఎం సూర్య ఘర్ పథకం క్రింద ప్రతి ఇంటికి సోలార్ ఎనర్జీ అందిస్తాం. వారు అదనంగా విద్యుత్ తయారు చేసి ఇస్తే యూనిట్ కు 2.80 రూపాయలు ఆదాయం వచ్చేలా చేస్తాం. ఈ ఉగాది కి అందరికీ సోలార్ రూఫ్ టాప్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఆదేశించా.

ఈనెల 18న వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆదార్, క్యాస్ట్, నేటివిటీ, డేట్ అఫ్ బర్త్, సర్టిఫికెట్లు, అడంగల్ వంటి 150 సర్వీసుల వరకు అందుబాటులోకి తీసుకొని రానున్నామని దీని ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో చుట్టూ తిరగకుండా ఫోన్ లోనే కావాల్సిన సర్టిఫికెట్, సేవలను సామాన్య ప్రజలు పొందే విధంగా వాట్సాప్ సర్వీసును తీసుకొని వస్తున్నాం

ఈ ప్రాంతంలో పశువులు ఉన్న ప్రతి ఒక్కరికి క్యాటిల్ షెడ్లను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీలు ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇక్కడ ఉన్న ఆసుపత్రి 5 వేల మంది వరకు వైద్యం అందేలా చర్యలు తీసుకుంటాం, వైద్యం కోసం వచ్చే వారికి మద్యాహం భోజన సౌకర్యం కూడా కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం.

ఇరిగేషన్ హంద్రీ నీవ నీరు కల్లూరు మంగళం పేట నుండి మూల పల్లికి తీసుకుని వస్తాం కణితి మడుగు వాగుకు అక్కడి నుండి కళ్యాణి డ్యాం కు , కొటాల వరకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం. రంగం పేట లో స్కూల్ రూ.1.10 కోట్లతో శ్రీ సిటీ వారి అద్వర్యంలో ఒక మోడల్ స్కూల్ గా తీర్చి దిద్దుతున్నాం .

కేర్ అండ్ గ్రో ద్వారా అంగన్వాడీ కార్యకర్తలకు సామర్థ్య పెంపుదల కార్యక్రమాలు నిర్వహిస్తూ, పిల్లల మానసిక, శారీరక, విద్యా పరమైన అంశాలలో మెరుగ్గా ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. ఎంటర్ ప్రేన్యుర్ కావాలనే వారికి సరైన శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పిస్తాం. ఈ ప్రాంతంలోని చెత్తను 3 ఆటోల ద్వారా సేకరించి దీని నుండి కంపోస్ట్ గా తయారుచేసి చెత్త అనేది లేకుండా ఉండేలా పరిశుభ్రమైన ప్రాంతంగా మారుస్తాం.

జీరో బడ్జెట్ న్యాచురల్ ఫార్మింగ్ కు తీసుకొస్తాం. %ూ౨% మహిళాలకు ఈ ఆటోలు ఇచ్చాం తద్వారా నెలకు 12 వేల వరకు వారికి పెట్రోల్ డీజల్ మిగలనుంది. ఈజీ మార్ట్ ద్వారా చిన్న చిన్న కిరాణా కొట్టులను మాడ్రనైజ్ చేసే విధంగా చర్యలు తెసుకుంటున్నాం. ప్రతి ఒక్కరికీ ఆదాయం పెరగాలి

ఆరోగ్యం కోసం టి సి ఎస్ కోలార్ లో మంచి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. దానిని కూడా ఇక్కడ అడాప్ట్ చేస్తున్నాం. దీని ద్వారా మెరుగైన వైద్యం అందించే ఈ పైలట్ ప్రాజెక్ట్ లో మంచి ఫలితం సాదిస్తే రాష్ట్రం మొత్తం అమలు చేస్తాం.

టెక్నాలజీలో వినూత్న మార్పులు వస్తున్నాయి. దీనిని ఉపయోగించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తా.మంచి పని చేస్తున్నా కూడా వైకాపా పార్టీ విష ప్రచారం చేస్తోంది. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ అని చెప్పా.

వన్ ఫ్యామిలీ వన్ఎఐ నేర్చుకోవాలి. అన్ని వ్యవస్థలు గాడిలో పెడతాం అందరికీ న్యాయం చేస్తాం. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, అనిమిని రవి నాయుడు పాల్గొన్నారు.

## అమరావతి రైతులకు బాబు కౌలు బహుమతి

మొదటి పేజీ తరువాయి..
జగన్ సర్కారు వారికి రెండేళ్లుగా కౌలు డబ్బులు నిలిపివేసింది. దానిపై రైతులు కోర్టుకు వెళ్లిన విషయం తెలిసిందే.

సంక్రాంతి పండుగ సందర్భంగా అమరావతి కౌలు రైతులకు ముఖ్యమంత్రి శుభవార్త చెప్పారు. పెండింగ్ కౌలు డబ్బులను కూటమి ప్రభుత్వం రైతుల ఖాతాల్లో వేసింది. జగన్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన కౌలుమొత్తాన్ని ప్రభుత్వం చెల్లించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా 10వ ఏడాది కౌలును రూ. 255 కోట్లు రైతుల అకౌంట్లలో జమ చేసింది. రాజధానిలో భూమిలేని నిరుపేదలకు చెల్లించే నెలవారి పెన్షన్లు కూడా వారి ఖాతాల్లో జమ చేశారు. చాలా ఏళ్ల తర్వాత తమకు కౌలు బకాయి, పెన్షన్లు ఇవ్వడంపై అమరావతి రైతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

## రివర్స్ ఆస్మాసిస్ (ఆర్ఓ) నీటి ప్రమాదాలు



మొదటి పేజీ తరువాయి..
పర్సనల్ వాటర్ ప్యూరిఫైయర్‌లను మార్కెట్ చేసే ఆక్వా కంపెనీలతో పాటు అనేక గృహాలు కూడా ఇష్టపడతాయి. RO సిస్టమ్ ఆఫ్ కోర్స్ నీటి మలి నాలను తొలగిస్తుంది. కానీ అవి 92-99% ప్రయో జనకరమైన కాల్షియం మరియు మెగ్నీషియంలను కూడా తొలగిస్తాయి!

RO నీటికి సంబంధించి వందలాది శాస్త్రీయ అధ్యయనాలను విశ్లేషించిన తరువాత, ప్రపంచ ఆరోగ్య సంస్థ అటువంటి నీరు జంతువు మరియు మానవ జీవిపై ఖచ్చితమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని పేర్కొంది.

### కొన్ని నెలల తర్వాత కూడా దుష్ప్రభావాలు

భయంకరమైన విషయం ఏమిటంటే, కేవలం కొన్ని నెలల పాటు RO నీటిని తీసుకోవడం వల్ల కూడా తీవ్రమైన దుష్ప్రభావాలు ఏర్పడవచ్చు. రివర్స్ ఆస్మాసిస్ నీటిని ఉపయోగించే చెక్ మరియు స్లోవాక్ జనాభా చాలా వారాలు లేదా నెలల్లో తీవ్రమైన మెగ్నీషియం (మరియు బహుశా కాల్షియం) లోపాన్ని సూచించే వివిధ ఆరోగ్య ఫిర్యాదులను అభివృద్ధి చేసింది. . ఫిర్యాదులలో కార్డియోవాస్కులర్ డిజార్డర్స్, అలసట, బలహీనత లేదా కండరాల తిమ్మిరి ఉన్నాయి.

### ఆహార ఖనిజాలు RO నీటిలో ఖనిజాల కొరతను భర్తీ చేయవు

తగినంత మినరల్స్ లేని RO నీరు, వినియోగించినప్పుడు, శరీరం నుండి ఖనిజాలను లీచ్ చేస్తుంది. అంటే ఆహారంలో వినియోగించే మినరల్స్ మరియు విటమిన్లు మూత్రవిసర్జనకు గురవుతున్నాయి. తక్కువ ఖనిజాలు మరియు ఎక్కువ ఖనిజాలు విసర్జించబడటం వలన తీవ్రమైన ప్రతికూల దుష్ప్రభావాలు మరియు పెద్ద ఆరోగ్య సమస్యలు వస్తాయి.

ఆహారంలో వినియోగించే మినరల్స్ RO నీటిలో ఖనిజాల కొరతను భర్తీ చేయగలదా అని చూడటానికి చేసిన శాస్త్రీయ అధ్యయనంలో, శాస్త్రవేత్తలు నీటి నుండి ఖనిజాలను తీసుకోవడం తగ్గించడం వారి ఆహారం ద్వారా భర్తీ చేయబడదని నిర్ధారించారు. తక్కువ మినరల్ వాటర్ శరీరం నుండి ఖనిజాల యొక్క పెరిగిన తొలగింపుకు కారణమైంది.

### హెూమియోస్టాసిస్ మెకానిజమ్స్‌పై ప్రతికూల ప్రభావం

RO నీటిని తీసుకోవడం వల్ల శరీరంలోని నీటిలో కరిగిన ఎలక్ట్రోలైట్‌లు పలుచన అవుతాయి. కంపార్ట్‌మెంట్ల మధ్య సరిపోని శరీర నీటి పునఃపంపిణీ ముఖ్యమైన అవయవాల పనితీరును రాజీ చేస్తుంది. ఈ పరిస్థితి ప్రారంభంలోనే దుష్ప్రభావాలు అలసట, బల హీనత మరియు తలనొప్పిబీ మరింత తీవ్రమైన లక్షణాలు కండరాల తిమ్మిరి మరియు బలహీనమైన హృదయ స్పందన. RO ఫిల్టర్‌ల ద్వారా ఉత్పత్తి చేయబడిన ముఖ్యమైన మూలకాలు లేని ఆమ్ల వడపోత నీటిని దీర్ఘకాలిక వినియోగం అనారోగ్యకరం.

### అనేక వ్యాధులకు ప్రమాద కారకం

హైపర్‌టెన్షన్ మరియు కరోనరీ హార్ట్ డిసీజ్, గ్యాస్ట్రిక్ మరియు డ్యూడెనల్ అల్సర్, క్రానిక్ గ్యాస్ట్రైటిస్, గాయిటర్, ప్రెగ్నెన్సీ కాంప్లికేషన్స్ మరియు కామెర్లు, రక్తహీనత, పగుళ్లు మరియు ఎదుగుదల లోపాలు వంటి నవజాత శిశువులు మరియు శిశువులలో అనేక సమస్యలకు RO నీరు ప్రమాద కారకంగా ఉండవచ్చని ఇటీవలి అధ్యయనాలు సూచిస్తున్నాయి.

వంట కోసం RO నీటిని ఉపయోగించడం వలన అవసరమైన అన్ని మూలకాల యొక్క గణనీయమైన నష్టాలు సంభవిస్తాయి

వంట కోసం ఉపయోగించినప్పుడు, RO నీరు ఆహారం (కూరగాయలు, మాంసం, తృణధాన్యాలు) నుండి అవసరమైన అన్ని మూలకాలకు గణనీయమైన నష్టాన్ని కలిగిస్తుంది. ఇటువంటి నష్టాలు మెగ్నీషియం మరియు కాల్షియం కోసం 60% వరకు చేరవచ్చు లేదా కొన్ని ఇతర సూక్ష్మ-మూలకాల కోసం (ఉదా., రాగి 66 %, మాంగనీస్ 70 %, కోబాల్ట్ 86 %). దీనికి విరుద్ధంగా, మినరలైజ్డ్ వాటర్ వంట కోసం ఉపయోగించినప్పుడు, ఈ మూలకాల నష్టం చాలా తక్కువగా ఉంటుంది మరియు కొన్ని సందర్భాల్లో, వంట ఫలితంగా ఆహారంలో కాల్షియం కంటెంట్ కూడా ఎక్కువగా ఉన్నట్లు నివేదించబడింది.

### RO నీటిని రీమినరలైజ్ చేయడానికి ఖనిజాలను జోడించడం సరైనది కాదు

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, రివర్స్ ఆస్మాసిస్ నీటిలో ఖనిజాలను తిరిగి చేర్చే పద్ధతిని వాంఛనీయమైనదిగా పరిగణించలేము, ఎందుకంటే నీటిలో దాని ప్రయోజనకరమైన భాగాలన్నీ లేవు. ఇచ్చిన మూలకం యొక్క సరిహద్దు రేఖ లోపం విషయంలో, త్రాగునీటితో మూలకం యొక్క సాపేక్షంగా తక్కువ తీసుకోవడం కూడా సంబంధిత రక్షణ పాత్రను పోషిస్తుంది. %=ూ% శుద్ధి చేసిన నీటి నుండి అన్ని ఖనిజాలు మరియు ట్రేస్ ఎలిమెంట్స్‌తో సహజ నీటిని పునఃసృష్టి చేయడం ఆచరణాత్మకంగా అసాధ్యం.

### ఇటీవలి సిఫార్సులు

ఇటీవలి అధ్యయనాలు డీమినరలైజ్డ్ నీటిలో లభించే ఖనిజాల కనీస మరియు వాంఛనీయ స్థాయిల గురించి అదనపు సమాచారాన్ని అందించాయి.

మెగ్నీషియం- కనిష్టంగా 10 mg/L మరియు 20-30 mg/L వాంఛనీయమైనది

calcium- కనిష్టంగా 20 mg/L మరియు దాదాపు 50 (40-80) mg/L

మొత్తం నీటి కాఠిన్యం- కాల్షియం మరియు మెగ్నీషియం మొత్తం 2 నుండి 4 mmol/L ఉండాలి



ఈ సాంద్రతలలో, కనీస లేదా ప్రతికూల ఆరోగ్య ప్రభావాలు గమనించబడలేదు.

పైన వివరించిన ప్రతికూల ప్రభావాలతో పాటు RO వ్యవస్థలు వడపోత సమయంలో 70-80 శాతం నీటిని కూడా వృథా చేస్తాయి. ఈ 'తిరస్కరించు' నీటిలో రసాయన కలుషితాలు ఎక్కువగా ఉన్నందున మరియు మరే ఇతర ప్రయోజనాల కోసం ఎటువంటి ఉపయోగం లేనందున లవణీయమైనది.

### RO వ్యవస్థలకు ప్రత్యామ్నాయం ఉడకబెట్టడం

సరిగ్గా మరిగేలా చూసుకోవాలి. రెండు నిమిషాల పాటు నీటిని ఆవిరి చేసి మగ్గనివ్వండి. అయితే, నీటిలో ఉండే రసాయన కాలుష్యం పూర్తిగా ఉడకబెట్టడం ద్వారా తొలగించబడదు. ఇంకా, వేడి మూలం లేకపోవడం లేదా ఇంధనం లేదా విద్యుత్ కొరత కారణంగా ఏ పరిస్థితిలోనైనా ఉడకబెట్టడం ఎల్లప్పుడూ సాధ్యం కాదు.

### క్లోరిన్

ఒక లీటరు నీటిలో నాలుగు చుక్కల ద్రవ బ్లీచ్ పోయాలిబీ సగం గాలన్‌కు 8 చుక్కలుబీ మరియు ప్రతి గాలన్ నీటిలో 16 చుక్కలు. నీటిని త్రాగడానికి కనీసం అరగంట పాటు విశ్రాంతి తీసుకోండి. అధిక క్లోరిన్ ఆరోగ్యానికి ప్రమాదకరం మరియు కొంత జాగ్రత్త వహించాలి.

### అయోడిన్

ఒక లీటరు శుభ్రమైన నీటిలో 5 చుక్కల అయోడిన్ పోయాలి. నీరు మబ్బుగా ఉంటే కొన్ని అదనపు చుక్కలను జోడించండి. త్రాగడానికి అనువుగా ఉండటానికి ముందు కనీసం అరగంట పాటు విశ్రాంతి తీసుకోండి. నీటి ఉష్ణోగ్రత 21 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉంటే అయోడిన్ మరింత ప్రభావవంతంగా ఉంటుంది. అయినప్పటికీ, అయోడిన్ నీటిలో ఉన్న అన్ని 100% వ్యాధికారకాలను చంపదు.

### ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

ప్రభుత్వ వైఫల్యం కారణంగా ప్రజలు డీమినరలైజ్డ్ ఆర్ఓ వాటర్ కోసం ఎగబడ్డారు. ప్రజా నీటి సరఫరా వ్యవస్థ నుండి సురక్షితమైన నీటిని సరఫరా చేయడానికి యంత్రాలు. కావున స్థానిక సంస్థలు ప్రజలకు సురక్షితమైన మంచినీటిని సరఫరా చేసేలా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం దీనికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

### వైద్య సోదరుల పాత్ర

ఆర్ఓ నీటి వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో వైద్యులు చురుకైన పాత్ర పోషించాలి మరియు ప్రత్యామ్నాయాల వైపు వెళ్లేలా ప్రజలకు సలహా ఇవ్వాలి.

## జగన్‌కు ఏమైంది?

మొదటి పేజీ తరువాయి..
కనీసం మెయిల్ లేదా పోస్టులో పంపించకుండా.. వాట్సాప్‌లో పంపిం చడం బట్టి, ఆయనకు పోలీసుశాఖపై ఎంత నమ్మకం-గౌరవం ఉన్నదో స్పష్టమవుతోందని పోలీసు అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు.

నిజానికి జగన్ ఈనెల 13నే లండన్ వెళ్లిపోయారు. 9న ఆయన తనకు బాషా కావాలని ఐజి ఇంటలిజన్స్‌కు వాట్సాప్ ద్వారా సందేశం పంపారు. మరి ఇప్పటికే లండన్ చేరిన జగన్‌కు సెక్యూరిటీ ఎందుకు? అంటే ఆయన అక్కడ దాదాపు 15 రోజులు ఉండే అవకాశం కనిపిస్తోంది. అందుకే కోర్టులో కేసు వేసి, ఈలోగా తనకు అనుకూలమైన తీర్పు వస్తే.. బాషాను లండన్ రప్పించు కోవచ్చన్న వ్యూహం జగన్ పిటిషన్‌లో కనిపిస్తోందని, న్యాయనిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇదిలాఉండగా.. ఇటీవలి తన పులివెందుల పర్య టనలో అక్కడి డీఎస్పీనుద్దేశించి జగన్ చేసిన హెచ్చరిక సైతం, ఆయన మానసిక పరిస్థితిపై సోషల్‌మీడియాలో వ్యంగ్యాస్త్రాలు పేలేందుకు కారణమవుతున్నాయి. 'ఈ ప్రభుత్వం నాలుగైదు నెలలో కుప్పకూలుతుంది. అప్పుడు నిన్ను ఎవరూ కాపాడలేర 'న్నట్లు జగన్ చేసిన హెచ్చరిక, మీడియాలో ప్రముఖంగా వచ్చిన విషయం తెలిసిందే.

దానితో కేవలం 11 సీట్లు వచ్చిన జగన్ ఎలా సీఎం అవుతారు? ఈ నాలుగైదు నెలల్లో కూటమి ప్రభుత్వం ఎలా కుప్పకూలుతుంది? ఒకవేళ అలాంటిదే మైనా ఉంటే.. టీడీపీలో లోకేష్ సీఎం అవుతారే తప్ప జగన్ ఎందుకు సీఎం అవుతారు? ప్రభుత్వం ఎందుకు కుప్పకూలుతుంది? చూస్తుంటే ఆయన మానసిక పరిస్థితి బావున్నట్లు లేదు. జగన్‌ను అలా వదిలేయకండి.. ఎవరికన్నా చూపించండ్రా అంటూ సోషల్‌మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. అలాగే పార్టీ నేతలతో నిర్వహిస్తున్న సమావేశాల్లో సైతం.. 'జనం ఈ జగనన్నను ఓడించి పొరపాటు చేశామని తెగ బాధపడిపోతున్నార'ని చెప్పడంపై, అటు పార్టీలోనూ విస్మయం వ్యక్తమవుతోంది.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 16, జనవరి 2025




## హర్యానా బీజేపీ అధ్యక్షుడిపై సామూహిక అత్యాచార కేసు

- అధ్యక్షుడు బదోలి, సింగర్ రాకీపైనా కేసు నమోదు
- బాధితురాలికి ఉద్యోగం ఇప్పిస్తానన్న బదోలి
- ఆమెను గదికి పిలిపించుకుని మరీ అత్యాచారం
- బీజేపీకి 'నైతిక' సంకటం



హర్యానా: నైతిక విలువలు, మహిళలకు స్వేచ్ఛపై ఎక్కువగా మాట్లాడే బీజేపీకి ఇటీవలి కాలంలో అనైతిక అంశాలు మెడకు చుట్టుకుంటున్నాయి. ఏపీలో ఈ వ్యవహారాలు కొద్దికాలం క్రితం తలనొప్పిలా మారగా, ఇప్పుడు ఆ సంస్కృతి హర్యానాకూ విస్తరించింది. స్వయంగా హర్యానా బీజేపీ చీఫ్‌పైనే అత్యాచారం కేసు నమోదు కావడం ఆ పార్టీకి శిరోభారంగా పరిణమించింది.

హర్యానా బీజేపీ అధ్యక్షుడు మోహన్‌లాల్ బదోలీ, సింగర్ జై భగవాన్ అలియాస్ రాకీలపై సామూహిక అత్యాచారం ఆరోపణల కింద కేసు నమోదైంది. హిమాచల్ ప్రదేశ్, సోలాన్ జిల్లాలోని కౌశాలిలోని ఓ హోటల్‌లో వారు తనపై అత్యాచారానికి పాల్పడ్డారంటూ ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

బాధితురాలిపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులు వీడియో కూడా చిత్రీకరించారు. ఈ విషయాన్ని బయటపెడితే చంపేస్తామని బెదిరించారు. వీరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌కు సంబంధించిన కాపీ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీని ప్రకారం బాధితురాలు తన బాస్, స్నేహితుడితో కలిసి హోటల్‌లో ఉండగా 2023 జులై 3న నిందితులు ఆమెను కలిశారు. బదోలీ తనను తాను రాజకీయ నేతగా, రాకీ సింగర్‌గా పరిచయం చేసుకున్నారు.

ఆమెకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని బదోలీ, తన మ్యూజిక్ ఆల్బమ్స్‌లలో చాన్స్ ఇస్తానని రాకీ బాధితురాలికి హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఆమె తన స్నేహితుడితో కలిసి వారి గదిలోకి వెళ్లింది. అక్కడ ఆమెతో వారు బలవంతంగా మద్యం తాగించే ప్రయత్నం చేశారు. అందుకామె అంగీకరించక పోవడంతో అత్యాచారానికి పాల్పడ్డారు. లైంగికదాడి ఘటనను వారు వీడియోలు, ఫొటోలు తీశారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. రెండు నెలల క్రితం రాకీ తనను పంచకుల లోని ఆయన ఇంటికి పిలిచాడని, తప్పుడు కేసులో జైలుకు పంపుతానని బెదిరించాడని బాధితురాలు తెలిపింది. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యవహారం కాంగ్రెస్‌కు బ్రహ్మాస్త్రంగా పరిణమించింది.

## తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంలో బలమైన వాదనలు వినిపించాలి

- ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3ని పరిగణనలోకి తీసుకోవాలి...
- గోదావరి-బనకచర్లపై అభ్యంతరాలతో జల్‌శక్తి మంత్రి, ఏపీ ముఖ్యమంత్రికి లేఖలు
- పోలవరం ముంపుపై నిర్దేశిత సమయంలో ఐఐటీతో అధ్యయనం
- నీటి పారుదల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఢిల్లీ:తెలంగాణకు అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్ డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-II (కేడబ్ల్యూడీటీ-II) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్ఏ)-2014లోని



సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టాలని సూచించిందని సీఎం తెలిపారు. కేడబ్ల్యూడీటీ-II తదుపరి విధివిధానాలపై (ఫర్దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు.

సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరఫున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు.

# మహా కుంభమేళా

## సంక్రాంతి నుండి శివరాత్రి వరకు

### పవిత్ర గంగా యమునా సరస్వతి నదుల త్రివేణి సంగమం ప్రయాగ్‌రాజ్.. ఉత్తర ప్రదేశ్

12 సంవత్సరాలకు ఒకసారి జరిగే పవిత్ర స్నానాల సమయాన్ని 'కుంభమేళా' అని, ఆరు సంవత్సరాలకు ఒకసారి జరిగే దాన్ని 'అర్ధ కుంభమేళా' అని, ప్రతి సంవత్సరం మాఘమాసంలో జరిగే పవిత్ర స్నానాలను 'మాఘీమేళా' అనే పేరుతో పిలుస్తారు. బాండము ను 'కుంభము' అని 'కలశం' అని అంటారని మనకు తెలుసు. ఖగోళంలో జరిగే మార్పులను అనుసరించి పంచాంగం ప్రకారం లెక్కించిన విధంగా ఒక్కొక్క స్థలంలో ఒక్కొక్క సమయంలో కుంభమేళా జరుగుతుంది.

### కుంభమేళా జరిగే పవిత్ర స్థలాలు :

1. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ వద్ద గంగానదిలో,
2. మధ్యప్రదేశ్ ఉజ్జయిని వద్ద క్షిప్రానదిలో,
3. మహారాష్ట్రలోని నాసిక్ వద్ద గోదావరి నదిలో
4. ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ లో గంగా, యమునా మరియు అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నది సంగమం వద్ద.

ప్రస్తుతం విష్ణు పాదోద్భవి గంగ ఆకాశమార్గం గుండా వచ్చి హిమాలయాల పైన చేరి అక్కడి నుండి శివుడి జటాజూటంలో పడి హరిద్వార్ వద్ద దివి నుండి భువికి దిగివచ్చి భూలోకంలో ప్రవహిస్తూ ప్రయాగరాజ్ వద్ద గంగా యమునా అంతర్వాహిని సర్వసతి నదిని కలుపుకొని త్రివేణి సంగమంగా విరాజిల్లుతున్న స్థలంలో కుంభమేళా జరుగబోతున్నది. మొట్టమొదటిసారిగా ఈ క్షేత్రంలోనే యాజ్ఞవల్క్య మహర్షి ఇక్కడ యజ్ఞం చేశారని పురాణాలు తెలియజేస్తున్నాయి.

### చరిత్ర :

మన పురాణాల ప్రకారం విష్ణుమూర్తి వాహనమైన గరుత్మంతుడు దాసిగా ఉన్న తల్లి వినితను మరియు తనను, పినతల్లి కద్రువ బానిసత్వం నుండి విముక్తి కోసం కద్రువ కుమారులైన నాగుపాముల కోరిక మేరకు దేవలోకం వెళ్లి ఇంద్రలోక రక్షకులందరినీ ఓడించి అమృత కలశాన్ని తీసుకొని వస్తుండగా ఇంద్రుడు ఎదురుగా వచ్చి కారణం తెలుసుకుని విషాన్ని చిమ్మే పాములకు.. మృత్యువే లేకుండా అమృతం ఇవ్వడం భావ్యం కాదని హితవు పలికి , గరుత్మంతుని శక్తిని మెచ్చుకుంటూనే నీవు అమృత బాండాన్ని నాగులకప్పగించి, వారి ఎదురుగా దర్భలపై ఉంచి నీవు నీ తల్లి విముక్తులు కాగలరు. వెనువెంటనే ఆ అమృతాన్ని వారికి దక్కకుండా దేవలోకం తీసుకొని వెళ్తానని చెప్పి అలాగే చేశాడు ఈ



క్రమంలోనే కలశం నుండి అమృతం భూలోకమున నాలుగు నదులలో నాలుగు చోట్ల కొన్ని చుక్కలు పడినట్లు చరిత్ర, ఆ అమృతపు బిందువులు పడిన ప్రదేశములను పుణ్యస్థలాలుగా తీర్థాలుగా భావించి ప్రజలు పుణ్యస్నానాలు చేసే పరంపర ప్రారంభమైంది.

### కుంభమేళాలో

కుంభమేళా అంటే కేవలం కుటుంబమంతా వెళ్లి పుణ్యస్నానాలు చేయడం మాత్రమే కాదు, పండితులు నిర్ణయించిన క్షణం నుండి అనేకానేక వేడుకలు. కుంభమేళా ఖగోళ శాస్త్రం, జ్యోతిషశాస్త్రం, ఆర్థిక శాస్త్రం సామాజిక శాస్త్రం, ఆధ్యాత్మికత, సంప్రదాయాలు, సాంస్కృతిక ఆచారాలు మరియు విజ్ఞాన శాస్త్రాలన్ని పండితులచేత, ఋషుల చేత మునుల చేత సన్యాసుల చేత నెలల తరబడిగా ఆ ప్రాంతంలోనే డేరాలు వేసుకుని ఉండి కఠిన సాధన చేస్తూ గడచిన 12 సంవత్సరాలలో వారు కనుగొన్న కొత్త క్రొత్త విషయాలను దేశం నలుమూలల నుండి ప్రజలకు ప్రబోధించే సన్నివేశం అది. సమాజానికి పాటించవలసిన మంచిని బోధించి మార్గదర్శనాన్ని చూపించే సమయం అది.

### ధర్మరక్షణ కోసం

కుంభమేళా సమయంలో అనేక ఏనుగులు, గుర్రాలు మరియు రథాలపై 'వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న సాంప్రదాయిక ఊరేగింపు సమయంలో నాగ సాధువులు మండలేశ్వరులు మహామండలేశ్వరులు మరియు అఖాడాలు (వ్యాయామాలు చేసి శక్తివంతులుగా తయారై, తమకు తాము సమాజం కోసం సమర్పించుకున్న దళాలు) కత్తులు, త్రిశూలాలు గదలు ధరించి సనాతన ధర్మాన్ని రక్షించడానికి మేము ముందుంటామని నడుస్తుండగా వెనుక శిష్యులు సామాన్య భక్తులు లక్షలాదిగా పాల్గొంటారు.

అనంతరం 'షాహిస్నాన్' పుణ్యస్నానాలు ఆచరిస్తారు. కుంభమేళాకు హాజరయ్యేందుకు సంక్రాంతి నుండి శివరాత్రి వరకు కోట్ల మంది భక్తులు వస్తారు. వీరంతా ధర్మరక్షణకు మేమూ నిలబడతామనీ, 'ధర్మ రక్షణ అంటే వ్యక్తిగతంగా ధర్మాన్ని పాటించడమే అని భావించి సంకల్పం తీసుకొని పుణ్యస్నానాలాచరించి తిరిగి వస్తుంటారు'.

పూజ్యులు, పీఠాధిపతులు, మఠాధిపతులు భక్తులకు మంత్రో పదేశము చేస్తుంటారు, ప్రవచనాలు చేస్తుంటారు, కుంభమేళాలో వేలాదిమంది సాధ్వీమణులు (మహిళా సన్యాసులు) కూడా ఆశ్రమాలు ఏర్పాటు చేసుకొని ప్రబోధాలు చేస్తుంటారు.

### సామాజిక సమరసత వెల్లివిరిసే చోటు

పుణ్య స్నానాలు ఆచరించడం కోసం దేశం నలుమూలల నుండి ప్రపంచంలోని అనేక దేశాల నుండి కోట్ల మంది ప్రజలు కలిసి వచ్చి ప్రాంతాల బేధాలు మరిచిపోయి, కులాలు మరిచిపోయి, ఆరాధనా పద్ధతులు ఏవైనా తరతమ బేధాలు పాటించకుండా కుంభమేళా సమయంలో కలిసి స్నానాలు చేస్తారు.

ఇంతటి సమాన భావనతోనే.. వచ్చిన భక్తులందరికీ గుడారాలు వేసి ఆవాసం ఏర్పాటు చేయడం, మంచినీళ్లు పానీయాలు, అల్పాహారాలు, భోజనాలు అందించడం, రాత్రి వేళల్లో వివిధ ప్రాంతాలకు చెందిన తమ తమ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం, వారు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు అందరికీ పరిచయం చేస్తూ ఉంటారు.

### సంత్ సమ్మేళనాలు - విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పునఃప్రారంభం :

ప్రతి 12సం.లో ప్రకృతిలో వచ్చే మార్పులు, కాలానుగుణంగా చేయవలసిన పనులు సమాజంలోని ప్రజల అవసరాలు మరియు నియమాల విషయంలో అనుభవం కలిగిన సాధువులు సన్యాసులు కలిసి సమ్మేళనాలు నిర్వహించి తీర్మానాలు చేసి దేశ ప్రజలందరికీ తద్వారా ప్రపంచ ప్రజలందరికీ మార్గదర్శనం చేస్తుంటారు.

ఇలా లక్షల సంవత్సరాల నుంచి కొనసాగుతున్నట్లుగా చరిత్ర. కానీ దురదృష్టవశాత్తు రాజా శ్రీహర్షుని పాలనా కాలం 644 వ సం.లో జరిగిన సంత్ సమ్మేళనం తర్వాత విదేశీ దండయాత్రల కారణంగా సాధారణ పుణ్యస్నానాలు చేయడం జరిగినప్పటికీ, కుంభమేళ సందర్భంగా స్వామీజీల సమావేశాలు, తీర్మానాలు ప్రబోధాలు ఆగిపోయాయి మళ్లీ 1966వ సంవత్సరం నుండి పునః ప్రారంభం అయినాయి.

1964 సంవత్సరంలో ప్రారంభించబడిన విశ్వహిందూ పరిషత్ 1966వ సం.లో జరిగిన కుంభమేళాలో ప్రపంచవ్యాప్తమైన హిందువులతో 'విశ్వసమ్మేళనం' నిర్వహించింది. ఆ సమయంలో హిందూ ధర్మంలోని వివిధ ధార్మిక ఆధ్యాత్మిక మార్గాలకు చెందిన ధర్మగురువులైన నలుగురు శంకరాచార్యులు, వైష్ణవాచార్యులు, నింబార్కాచార్యులు, బౌద్ధ జైన సిక్, గాణాపత్య, శాక్తేయ మరియు అనేకనేక వైవిధ్యం కలిగిన ఆరాధనా పద్ధతులు అనుసరించే వర్గాలకు నేతృత్వం వహించే



పెద్దలందరూ పాల్గొన్నారు. ఈ ప్రయత్నం వందల సంవత్సరాల తర్వాత పూజ్యులు మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ గారి నాయకత్వంలో విశ్వహిందూ పరిషత్ చేసిన ప్రయత్నం కారణంగా సాధ్యపడింది.

2024లో జరిగే కుంభమేళాలో కూడా జనవరి 24,25వ తేదీలలో మార్గదర్శక మండలి సమ్మేళనం, 26 తేదీన దేశం నలుమూలల నుండి 128 వివిధ ఆరాధన మార్గాలకు చెందిన 'సంత్ సమ్మేళనం', 27వ తేదీన 'యువ సంత్' (యువ సన్యాసుల) సమ్మేళనం జరగబోతున్నది

### ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మానవ సామూహం

చంద్రమండలం పైన నిలబడి భూమి వైపు చూస్తే కనబడే ఏకైక ప్రజా సమూహం కుంభమేళా, ప్రపంచంలోనే అతి పెద్దదైన మానవ సమూహం కలిసే సన్నివేశం కుంభమేళ, ప్రపంచంలోని 13వ వంతు ప్రజలు పాల్గొనే సన్నివేశం కుంభమేళ, సగం దేశాల జనాభా కంటే ఎక్కువ. 2017 వ సంవత్సరం అర్ధ కుంభమేళాలో మూడు కోట్ల మంది పాల్గొన్నట్లుగా 2001 వ సంవత్సరం కుంభమేళాలో ఆరు కోట్ల మంది పాల్గొన్నట్లుగా నివేదికలు చెబుతున్నాయి ఈ సంవత్సరం కనీసం 40



కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారని ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రాచీనకాలంలో ఆదిశంకరాచార్యుల వారు ప్రయాగరాజ్ సందర్శించి కుంభమేళాలో పాల్గొనగా, 1514 సం.లో బెంగాల్ కు చెందిన చైతన్య మహాప్రభు సందర్శించినట్లుగా, మరియు తులసీ రామాయణాన్ని వ్రాసిన సంత్ తులసీదాస్ కూడా కుంభమేళాలో పాల్గొని పుణ్యస్నానం ఆచరించినట్లుగా చరిత్ర.

### కుంభమేళా పవిత్ర స్నానానికి ఆంక్షలు.?

భారతదేశంలోని పాలకుల మధ్యన జరిగిన యుద్ధాలలో ఎవరు గెలిచినప్పటికీ ఇక్కడి సాంస్కృతికపరమైన ఉత్సవాలను కార్యక్రమాలను గెలిచిన రాజు కూడా నిర్వహిస్తూ ఉండేవాడు కానీ దురదృష్టం విదేశీ ఆక్రమణకారులు తమ కుట్రలతో కుతంత్రాలతో స్థానిక పాలకులను జయించి ఇక్కడి ఆలయాలను కూల్చివేశారు కుంభమేళాలు నిర్వహించకుండా ఆంక్షలు విధించారు, కొన్ని సంవత్సరాలు ఆగిపోయాయి కూడా.

కానీ.. స్థానిక ప్రజలకు తమ ధర్మంపట్ల ఉన్న ప్రగాఢమైన విశ్వాసాన్ని కాదని అణిచివేస్తున్న విదేశీ పాలకులపై తిరుగుబాటు చేయడాన్ని గమనించి మధ్యేమార్గంగా పన్ను చెల్లించి పూజలు చేసుకోండని ప్రకటించారు, 'జిజియా పన్ను' వసూలు చేశారు, ఇలా బొట్టు



పెట్టుకోవడానికి పూజ చేసుకోవడానికి, జుట్టు పెంచుకోవడానికి మరియు 'కుంభమేళాలో స్నానం చేయడానికి పన్ను చెల్లించి ధార్మిక కార్యక్రమాలు జరుపుకొని తమ ధర్మాన్ని కాపాడుకున్నారు ఆనాటి ప్రజలు'.

### ఆంగ్లేయుల కాలంలో

1806లో ఆంగ్లేయులు కుంభమేళా యాత్రికుల నుండి స్నానం చేయాలనుకునే వారికి 1 రూపాయి పన్ను విధించిందనీ 'వెల్ష్ ట్రావెల్ పుస్తకం రైటర్ ఫానీ పార్క్స్' వ్రాశాడు, ఆ రోజుల్లో "మనిషికి ఒక నెల రోజుల పాటు సుఖంగా జీవించడానికి 1 రూపాయి సరిపోతుంది" అటువంటి ఒక రూపాయి చెల్లించి స్నానం ఆచరించేవారు అని చెప్పాడు.

అతనికి సమకాలీనుడైన ఆంగ్లయుడు మరొక పుస్తకంలో, కంపెనీ మూడు రూపాయలు పన్ను విధించిందని స్థానికులైన హిందువులు వాటిని చెల్లించి కుంభమేళాలో స్నానం చేశారని, నది ఒడ్డున కూర్చున్న వేద పండితులకు, పేదబ్రాహ్మణులకు దానధర్మాలు మరియు బహుమతులు సమర్పించుకునే వారని కూడా వ్రాసాడు.

### ప్రయాగరాజ్ వటవృక్షం

స్థానిక ప్రజలను విదేశీ ఆక్రమణకారులు తమ మతంలోకి మార్చి లేదా గోమాంసం తినిపించి ధర్మ భ్రష్టులను చేస్తే వారందరూ బాధతో 12 సం.లకు ఒకసారి కుంభమేళా జరిగే ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించి ఆ పక్కనే 'కల్పాంతము నాటి నుండి భూమిపై ఉన్న 'వటవృక్షం' క్రింద కూర్చుని పూజలు జరిపి తమ పూర్వీకులను గుర్తు చేసుకుని తిరిగి సనాతన ధర్మాన్ని తిరిగి పాటించేవారు'.

స్థానికులను ప్రలోభాలకు గురిచేసి, భయపెట్టి తమ మతంలోకి మార్చుకున్న విదేశీ ఆక్రమణకారుడు బాబర్ వారందరూ తిరిగి తమ మాతృ ధర్మంలోకి వెళ్తున్నారని గమనించి కుంభమేళా స్నానం, గంగానది స్నానంపై ఆంక్షలు విధించాడు, వటవృక్షం కింద పూజలు చేయకూడదని ఫత్వా జారీ చేశాడు, వటవృక్షాన్ని కూల్చివేశాడు కొంతకాలానికి వటవృక్షం చిగురించింది.

ఆ తదుపరి మరొకసారి అక్బర్ వటవృక్షాన్ని కూల్చివేశాడు కొన్నాళ్లకే మళ్లీ చిగురించింది, ప్రజలు యధావిధిగా ఆ చెట్టు కింద పూజలు చేస్తూ స్వధర్మంలోకి వస్తున్నారు ఇది గమనించిన ఔరంగాజేబ్ ఒకవైపు జిజియా పన్ను ( హిందువుగా బ్రతకడానికి పన్ను) విధించడం మరోవైపు వటవృక్షాన్ని విధ్వంసం చేయించి సీసం (లెడ్) పోయించాడట అయినప్పటికీ కొంత కాలానికి మళ్లీ చిగురించింది.

'హిందూ ధర్మం వలే అనేక ఆటుపోట్లు అనుభవించి మళ్లీ జీవం పోసుకుంది'. ఇప్పటికీ ప్రజలు ఆ మర్రిచెట్టును దర్శించుకుని తమ పూర్వీకులను గుర్తుచేసుకొని పూజించుకుని వస్తారు.

### స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలూదిన కుంభమేళ

దేశవ్యాప్తంగా కుంభమేళాలలో కలిసే ప్రజలు ధార్మిక ఆధ్యాత్మిక సంకల్పాలతో పాటు స్వాతంత్ర్యం సాధిస్తామని ప్రతిజ్ఞను కూడా చేసి తిరిగి వెళ్లేవారు. అంతేకాదు తల్లిని బానిసత్వం నుండి విడిపించిన గరుత్మంతుడిని గుర్తుచేసుకొని భారతమాతను బంధీ నుండి విడిపిస్తామని సంకల్పాన్ని తీసుకొని వెళుతుండేవారు. దేశవ్యాప్తంగా తిరుగుబాటు ఆందోళనలు జరగడానికి మరియు స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించే నాయకులను గుర్తించి వారి నాయకత్వాన్ని స్వీకరించడానికి వారి మార్గదర్శనాన్ని పొందడానికి దేశ ప్రజలకు ఈ కుంభమేళాలు వేదికలుగా ఉపయోగపడేవి.

### విశ్వహిందూ పరిషత్ 1966 సమ్మేళనం

1964 సంవత్సరం ప్రారంభమైన పరిషత్ 1966వ సంవత్సరంలో విశ్వసమ్మేళనం జరుపగా 12 దేశాల నుండి 25 వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మేళనానికి మార్గదర్శనం చేసిన స్వామీజీలు మతం మారిన హిందువులందరినీ తమ పూర్వ ధర్మంలోకి రావాల్సిందిగా ఆహ్వానించడంతో ఇప్పటికీ 15 లక్షల తిరిగి తమ మాతృధర్మం లోకి వచ్చినట్లుగా సమాచారం.

ఇప్పటివరకు విదేశాలకు మరియు సముద్ర ప్రయాణాలకు అనుమతి లేని సమయం. ఈ సమావేశంలో పాల్గొన్న పీఠాధిపతులు విదేశాలకు ధర్మప్రచారం కోసం, మరియు ఆయా దేశాల్లో ఉన్న హిందువులకు వారి ఆలయాలలో అర్చకులుగా పురోహితులుగా ఉండి షోడశ సంస్కారాలు జరిగేటట్లుగా మార్గదర్శనం చేయడానికి కూడా వెళ్లాలని నిర్ణయం ప్రకటించారు.

ఆ తదుపరి విదేశాలకు సంస్కారాలను అందించడానికి మరియు ధర్మ ప్రచారానికి వెళ్లే వారి సంఖ్య పెరిగింది. గోవు సకల దేవతలకు నిలయమని గోవును రక్షించుకోవాలని ప్రకటించారు. గోరక్ష ఆందోళన చేపట్టి ప్రతి సంవత్సరం లక్షకు పైగా ఆవులను కాపాడుకుంటున్నాం. అడవులలో మరియు మురికి వాడలలో ఉన్న పేదలకు సహకరించాలని వారికి సేవ చేయాలని ఆదేశించారు. అప్పటినుండి వేలాదిగా సేవా కార్యక్రమాలనూ విశ్వహిందూ పరిషత్ ప్రారంభించింది.

ఈ సంవత్సరం ప్రయాగరాజ్ 'మహా కుంభమేళా' జనవరి ఫిబ్రవరి 26 వరకు జరుగబోతోంది.

### మహా కుంభమేళా యొక్క ముఖ్యమైన తేదీలు :

1. మౌని అమావాస్య (సోమవతి) 29-01-2025/బుధవారం, రెండవ షాహిస్నానం
2. వసంత పంచమి: 03-02-2025/సోమవారం, మూడవ షాహిస్నానం
3. మాఘీ పూర్ణిమ: 12-02-2025/బుధవారం
4. మహాశివరాత్రి: 26-02-2025/బుధవారం

**కలియుగం 5126 క్రోధి నామ సంవత్సరం.**

**సర్వేజనా సుఖినోభావంతు**

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 16, జనవరి 2025 ‖





## నారావారిపల్లెలో ఉన్నా మనసంతా మంగళగిరిపైనే!

- భార్య బ్రహ్మణికి చేనేత చీర బహుమతిగా ఇచ్చిన లోకేష్

**అమరావతి, మహానాడు:** మనిషి ఎక్కడ ఉన్నా ఆయన మనసంతా మంగళగిరిలోనే ఉంటుంది. మంగళగిరి చేనేతలంటే ఆయనకు వల్లమాలిన అభిమానం. అవకాశం ఉన్న ప్రతిచోటా మంగళగిరి చేనేతను ప్రమోట్ చేస్తూ చేనేతల ఆత్మ బంధువుగా మారారు మంత్రి నారా లోకేష్. చేనేతలపై అభిమానాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చూపుతున్నారు. సంక్రాంతి పండుగ వేడుకల కోసం కుటుంబంతో సహా నారావారిపల్లె వెళ్ళిన లోకేష్... భార్య బ్రహ్మణికి మంగళగిరి చేనేత చీరను స్పెషల్ గిఫ్ట్ గా ఇచ్చి సర్ప్రైజ్ చేశారు. బ్రహ్మణి సంక్రాంతి రోజున మంగళగిరి చీర కట్టుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అవకాశం ఉన్న ప్రతిచోట తల్లి భువనేశ్వరి, భార్య బ్రహ్మణి మంగళగిరి చేనేతను ప్రమోట్ చేస్తూ బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. తమపై లోకేష్, ఆయన కుటుంబ చూపుతున్న అభిమానానికి మంగళగిరి చేనేతలు మురిసిపోతున్నారు.



## కేటీఆర్‌కు 'సుప్రీం' షాక్

- క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు
- క్వాష్ పిటిషన్ వెనక్కి తీసుకున్న కేటీఆర్

**ఢిల్లీ:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి, కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఆ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను సుప్రీం తిరస్కరించింది. బుధవారం ఉదయం కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

ఈ సందర్భంగా ఫార్ములా ఈ రేస్ కేసు విచారణ ప్రాథమిక దశలో ఉందని చెబుతూ, హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోబోమని వ్యాఖ్యానించింది. అయినప్పటికీ మీకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయి కదా? అంటూ కేటీఆర్ తరపు న్యాయవాదికి గుర్తుచేసింది. దీంతో క్వాష్ పిటిషన్ ను వెనక్కి తీసుకోవడానికి అనుమతించాలని కేటీఆర్ న్యాయవాది కోరగా, సుప్రీం ధర్మాసనం అంగీకరించింది. దీంతో కేటీఆర్ తన పిటిషన్ ను ఉపసంహరించుకున్నారు. ఫార్ములా ఈ రేసులో అవినీతి జరిగిందని కేటీఆర్ పై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసును కొట్టి వేయాలంటూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో కేటీఆర్ సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.



## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

- కోడిపందేలు, గుండాటలు, పేకాటలు
- చేతులు మారిన కోట్లాది రూపాయలు

**రాజమహేంద్రవరం, మహానాడు:** కోడిపందేలు, గుండాటలు, పేకాటల్లో ఎన్ని కోట్లు చేతులు మారతాయో లెక్కగట్టి చెప్పేందుకు ప్రత్యేకంగా మను షులేం ఉండరు. కాకపోతే.. ఒక్కో బరిలో తీస్తున్న నోట్ల కట్టలు, పెడుతున్న పందేలను చూస్తే.. ఎన్ని కోట్లు చేతులు మారుతున్నాయో అంచనా వేయొచ్చు. ఈ రెండ్రోజుల్లోనే.. అంటే భోగి, సంక్రాంతికి కలిపి కనీసం వెయ్యి కోట్ల రూపాయల దాకా చేతులు మారి ఉంటాయని అంచనా వేస్తున్నారు. కోడిపందేలు భోగి, సంక్రాంతి, కనుమల్లోనే కాదు.. పండక్కి వారం ముందే మొదలవుతాయి. పండగ తరువాత కూడా నడుస్తుంటాయి. ఈ లెక్కన పోయిన ఏడాది ఏకంగా మూడు వేల కోట్ల రూపాయలు చేతులు మారినట్టు తెలుస్తోంది. ఈసారి సంక్రాంతి సీజన్‌లో మూడు వేల కోట్లు దాటుతుందని అంచనా.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో భోగి నాడే 175 కోట్ల రూపాయల పందేలు జరిగినట్టు చెబుతున్నారు. ఇక మొత్తం గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు, రాయలసీమ జిల్లాల్లో జరిగే కోడిపందేలను కూడా లెక్కేస్తే.. ముక్కున వేలేసుకోవాల్సిందే. కృష్ణా జిల్లాలో అతిపెద్ద బరిగా ఉన్న అంపాపురంలో ఏకంగా 10 కోట్లకు పైన పందేలు జరిగినట్టు చెబుతున్నారు. పైగా ఈసారి ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజకీయ నాయకుల చేతుల మీదుగా కోడిపందేలు ప్రారంభమయ్యాయి. దీంతో.. చాలాచోట్ల పోలీసులు చూసీ చూడనట్టుగా వ్యవహరించారు. ఈసారి ఏపీ సరిహద్దున ఉన్న తెలంగాణ జిల్లాల్లోనూ జోరుగా కోడిపందేలు జరిగాయి. భోగికి ముందే తెలంగాణలోని ఆంధ్రా సరిహద్దుల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి.

ఈసారి పందాల్లో ట్రెండ్ మార్చారు.. లక్షల విలువైన బహుమతులను సైతం ప్రకటించారు. కోడిపందేల్లో గెలిచిన వారికి మహీంద్రా థార్ కారు, బుల్లెట్ బండ్లు, యూనికార్న్ బైక్‌లను గిఫ్టులుగా ఇస్తున్నారు. పందేలు ఆడ్డానికి కోళ్లతో వచ్చిన కొందరు బైక్‌లు గెలిచి రయ్‌మంటూ ఇళ్లకెళ్లారు. అలాగని డబ్బులు ఇవ్వరని కాదు. పందెంలో గెలిచిన డబ్బులతో పాటు బైక్‌లు, కార్ కూడా గిఫ్ట్‌గా ఇస్తున్నారు. వీలైనన్ని ఎక్కువ పందేలు జరిపిస్తే.. నిర్వాహకులకు కూడా ఎక్కువ కమిషన్ వస్తుంది. అందుకే, ఈ ప్లాన్ వేసినట్టు తెలుస్తోంది.

## 'డబ్బు, నగలూ తీసుకుపోతున్నాం... మా ఇంటికి రాకండి'

- దొంగలకు ఓ ఇంటి యజమాని సూచన

"మేము సంక్రాంతికి ఊరికి పోతున్నాం.. డబ్బు, నగలూ తీసుకుని వెళు తున్నాం. మా ఇంటికి రాకండి. – ఇట్లు మీ శ్రేయోభిలాషి" అంటూ పేపర్‌పై రాసి ఓ ఇంటి యజమాని డోర్‌కు అంటించి మరీ వెళ్లాడు. ఈ దృశ్యం సోషల్ మీడియా కంట పడగా.. వైరల్‌గా మారింది.

సహజంగా పండగల వేళ నగరాల నుంచి సొంతూళ్లకు పెద్ద సంఖ్యలో ప్రజలు వెళ్తుంటారు. ఇదే అదనుగా భావించి దొంగలు రెచ్చిపోతుంటారు. ఇలాంటి దొంగలకే షాక్ ఇస్తూ ఓ ఇంటి యజమాని ఈ రకంగా సందేశం పెట్టడం అందరినీ ఆకర్షించింది. ఈయనెవరో దొంగలకే లెటర్ రాశారంటూ.. పలువురు కామెంట్లు పెడుతున్నారు.



## ప్రజలు గడ్డి పెట్టినా... బుద్ధి మార్చుకోని వైసీపీ నేతలు

- మనోభావాలు దెబ్బతినే విధంగా పండుగలపైనా ప్రేలాపనలు
- రూ.850 కోట్లతో రోడ్లు బాగు చేసినా... వక్రబుద్ధితో విమర్శలు
- రూ. 6,700 కోట్లు బకాయిలు చెల్లించినా... సైకో గ్యాంగ్ ఓర్వలేనితనం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి:** గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితం చేసి... కనీసం ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కకుండా ప్రజలు చేసినా... వైసీపీ నేతల తీరు మార్చుకోలేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ప్రజలు గడ్డి పెట్టినా... వైసీపీ నేతలు ఇంకా బుద్ధి మార్చుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కోట్లాది తెలుగు ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా సంప్రదాయ సంక్రాంతి పండుగపైనా విషం వెళ్లగక్కుతూ.. అసత్య ప్రచారాలతో పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని ఆరోపించారు. పల్లెల్లో సంక్రాంతి కళ లేదంటూ సైకో జగన్ అండ్ కో చేస్తున్న దుష్ప్రచారం చాలా దుర్మార్గమన్నారు. తమ అసత్య ప్రచారాల కోసం కోట్లాది ప్రజలు ఎంతో ఇష్టంగా జరుపుకునే... పండుగలను కూడా వదలకుండా వాడుకోవడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. సమగ్ర నీటి వినియోగంతో ఈసారి పంటలు కూడా బాగా పండాయని, అదే విధంగా ధాన్యం అమ్మిన డబ్బులు 24 గంటల్లోనే రైతులకు చెల్లించామని ఆయన తెలిపారు.

ప్రజల సంతోషాన్ని చూడలేకనే మీడియా, సోషల్ మీడియా



వేదికగా వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు అసత్యాలను ప్రచారంలోకి తేవడానికి ప్రయత్నిస్తున్నారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. గతంలో ఎప్పుడూలేని విధంగా పొరుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల్లో ఉన్న తెలుగు వారందరూ ఈ సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చారని తెలిపారు. అదే విధంగా గత ఏడాది గుంతల రహదారులతో ప్రయాణంలో నరకం అనుభవించిన వారంతా... ఈ ఏడాది సంక్రాంతి ప్రయాణాలు సాఫీగా సాగించారన్నారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో శిథిలావస్థకు చేరిన రహదారులను రూ.850 కోట్లతో కూటమి ప్రభుత్వం బాగు చేసి పునరుద్ధరించిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అదే విధంగా గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో వివిధ వర్గాలకు పెండింగ్ పెట్టిన రూ.6,700 కోట్లు బకాయిలను కూడా ఈ పండుగ కానుకగా విడుదల చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. వందల కోట్లతో రోడ్లు బాగుచేసినా... వేల కోట్ల రూపాయిల పెండింగ్ బకాయిలు చెల్లించినా... వైసీపీ నేతలు ఓర్వలేనితనంతో రాష్ట్ర ప్రభుత్వంపై తమ అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆయన విమర్శించారు.

వైసీపీ నేతల సైకో చేష్టలకు అంతు లేకుండా పోతుందన్నారు. ప్రతిపక్ష నేతలు ఎన్ని అసత్యాల విష ప్రచారాలు చేసినా... అభివృద్ధికి అడ్డంకులు సృష్టించాలని ప్రయత్నించినా... ప్రజల పక్షాన పోరాడుతున్న కూటమి ప్రభుత్వం ముందుకే వెళ్తుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం... ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ.. ప్రతి రోజునూ ఒక పండుగలా జరుపుకునేలా మరెన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.

## మిర్చి రైతు కంట కన్నీరు

- భారీగా ధరలు పతనం
- ఎకరాకు గరిష్టంగా రూ.లక్షన్నర వరకు నష్టం
- కోల్డ్ స్టోరేజీల్లో 18 లక్షల టిక్కిల మిర్చి నిల్వ

**గుంటూరు:** సహజంగా గుంటూరు మిర్చి ఘాటు ఎక్కువ. గుంటూరు మిర్చి తింటే కళ్లలో కన్నీరు రావడం ఖాయం. దాని ఘాటు అంత ఎక్కువ మరి. కానీ మిర్చిని పండించిన రైతుకే ఇప్పుడు కన్నీరొస్తోంది. కారణం ధరలు దారుణంగా పోవడమే. ఎకరాకు లక్షరూపాయల నష్టం గూబల్లోకి వస్తోంది. ధరలు రాక, ధరలు వస్తాయన్న ఆశతో రైతులు, సమీపంలోని కోల్డ్ స్టోరేజీల్లో లక్షల టిక్కిల మిర్చిని దాచుకున్నా.. గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతు కన్నీరు కట్టలు తెగుతోంది. ఇదీ గుంటూరు జిల్లాలో మిర్చి పండించిన రైతు కన్నీటి క(వ్య)థ.

మిర్చి రైతు కంట కన్నీరొస్తోంది. పండించిన పంటకు ధర



గిట్టుబాటుకాక మిర్చి రైతు కన్నీరు కారుస్తున్నాడు. రాష్ట్రంలో మిర్చి రైతులు సంక్షోభంలో చిక్కుకుంటున్నారు. గత ఏడాది కాలంగా ధరల తగ్గుదలతో మిర్చి సాగు గిట్టుబాటు కాక రైతులు అల్లాడుతున్నారు. పెట్టుబడి పెరగడం, ఆదాయం తగ్గడంతో ఎకరా ఒక్కంటికీ లక్షన్నర రూపాయల వరకూ రైతులు నష్టపోతున్నారు. 2019–20, 2020–21లో సగటు ధర రూ.12 వేలు లభించింది.

2021–22లో రూ.13 వేలు, 2022–23లో రూ.20,500., 2023–24లో రూ.20 వేలు వచ్చాయి. 2024–25లో ఈ ధర రూ.13 వేలకు పతనమైంది. గత ఏడాది జనవరి నుంచి ఈ ఏడాది జనవరి వరకు గరిష్ట సగటు ధర రూ.13 వేలు దాటలేదు. కరోనా సమయంలో కొంత ఇబ్బంది ఎదురైనా ఆ తర్వాత రెండేళ్లు పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయి. అయితే, 2024, 2025లో ధరల పతనం కొనసాగుతోంది. 2022, 2023 సంవత్సరాల్లో మార్కెట్‌లో ధరలు బాగా ఉండడంతో ఇదే తరహాలో ధరలు పెరుగుతాయని ఆశించి రైతులు మిర్చి సాగుపై ఆసక్తి కనబర్చారు.

అనూహ్యంగా గతేడాది జనవరి నుంచి ధరలు తగ్గడంతోకోల్డ్



స్టోరేజీల్లో నిల్వ చేసిన సరుకు కదలడం లేదు. 2023తో పోలిస్తే మేలైన రకాలకు క్వింటాలుకు రూ.10 నుంచి 15 వేల వరకు ధర తగ్గింది. మేలు రకాలు బాడిగ, దేవనారు డీలక్సు, తేజ వెరైటీలకు 2022, 2023 సంవత్సరాల్లో గరిష్టంగా రూ.20 వేల నుంచి రూ.28 వేల వరకు ధర పలికింది. గత ఏడాది, ఈ ఏడాది సగటున రూ.10 వేల నుంచి రూ.15 వేలు తగ్గింది.

ఎకరాకు సగటున పది క్వింటాళ్ల మిర్చి దిగుబడి వస్తుందని అంచనా. ధర తగ్గడంతో ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర వరకు రైతులకు నష్టం వస్తోంది. గతేడాది ఇదే పరిస్థితి ఎదురైంది. ఈ ఏడాదీ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రస్తుతం గుంటూరు పరిసర ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజీల్లో 18 లక్షల టిక్కిల మిర్చి నిల్వ ఉంది.

ప్రస్తుతం రాయలసీమతో, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి రోజుకు 40 వేల నుంచి 60 వేల టిక్కిలు వస్తున్నాయి. కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉన్న సరుకు అమ్ముడుపోక, కొత్త సరకుకు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. ఎకరాకు రూ.లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు రెండేళ్ల క్రితం కనీసం లక్షన్నర వరకు లాభాలు వచ్చేవి. 2014లో ఎకరాకు రూ.లక్ష వరకు నష్టం వచ్చింది. 2015లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

ఎగుమతి ఆర్డర్లు తగ్గాయని, ఇతర రాష్ట్రాల్లో కూడా మిర్చి సాగు పెరిగిందని, అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ లేదని చెబుతూ గత కొంతకాలంగా మిర్చి ధరలను వ్యాపారులు తగ్గిస్తున్నారు. గతేడాది కన్నా ఈ ఏడాది ధరలు మరింత తగ్గాయి. గరిష్ట ధర మేలు రకాలకు రూ.15 వేలు, సాధారణ రకాలకు రూ.13,500 మాత్రమే వస్తోంది. పేరెన్నిక స్పెషల్ వెరైటీలు తేజ, బాడిగ ధరలు కూడా భారీగా తగ్గాయి. తేజ కనిష్ట ధర రూ.7,500, గరిష్ట ధర రూ.15,500 మాత్రమే లభిస్తోంది.

బాడిగ కనిష్ట ధర రూ.7,500, గరిష్ట ధర రూ.13,500 వస్తోంది. దేవనారు డీలక్స్ కనిష్టం రూ.8,500, గరిష్టం రూ.15 వేలు మాత్రమే లభిస్తోంది. కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్న సరుకు ధరలు ఇంకా తగ్గుతున్నాయి. ధరల పతనంపై ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి సమీక్షా చేయలేదు. గిట్టుబాటు ధర కల్పించి తమను ఆదుకోవాలని మిర్చి రైతులు కోరుతున్నారు.ప్రభుత్వం జోక్యం చేసుకుని తమను ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు.

## నెక్లెస్‌రోడ్‌లో జోర్‌దార్‌గా పతంగి పండుగ

- ముఖ్య అతిథిగా హాజరైన తలసాని, కాలేరు

**హైదరాబాద్:** మన సంస్కృతి, పండుగలు ఎంతో గొప్పవని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే, తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.



నెక్లెస్ రోడ్ (PV మార్గ్)లోని పీపుల్స్ ప్లాజాలో సంక్రాంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల పాటలు, పొట్టేళ్ల పొట్లాటలు ఆకట్టుకున్నాయి. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అంబర్ పేట ఎమ్మెల్యే, కాలేరు వెంకటేష్, తన మనువడు, మనువరాళ్లతో కలిసి పతంగులు (కైట్)లను ఎగురవేశారు. చిన్నారులకు MLA తలసాని శ్రీనివాస్ యాదవ్ కైట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఒక్క మన దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా మన ఆచారాలు, సాంప్రదాయాలు ఎంతో ప్రత్యేకమైనవని పేర్కొన్నారు. విదేశీయులు సైతం మన ఆచారాలు పాటిస్తున్నారంటే వాటికి



ఎంతటి విశిష్టత ఉందో అర్థం అవుతుందని అన్నారు. వాటిని మన పూర్వీకులు పరిరక్షించి మనకు ఇచ్చారని, మనం వాటిని గౌరవించి ఆచరించాలని చెప్పారు.

గతంలో సంక్రాంతి పండుగ వేడుకలు ఎంతో గొప్పగా, ఘనంగా జరిగేవని, నేడు ఆ సందడి కనిపించడం లేదన్నారు. వెస్ట్రన్ కల్చర్ కు అలవాటు పడి మన సంస్కృతి సాంప్రదాయాలను నిర్లక్ష్యం చేయడమే కారణంగా ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు మన పండుగలు, సాంప్రదాయాల విశిష్టతను తెలియజేయడం ద్వారా వాటి పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, నాంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆనంద్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు మన్నె గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, శ్రీహరి కిషోర్, బాలరాజ్ యాదవ్, లక్ష్మీపతి, శైలేందర్, మహేష్ కుమార్ యాదవ్, BC కమిషన్ మాజీ సభ్యుడు కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## వేలాదిమంది ఉద్యోగులకు మెటా షాక్

- 3600 మంది తొలగింపునకు మార్క్ జుకర్‌బర్గ్
- అమెరికాలో ఇది సర్వసాధారణమేనట

**న్యూయార్క్:** సుప్రసిద్ధ మెటా కంపెనీ తనకు భారంగా మారిన ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ మాతృసంస్థ మెటా 3,600 మంది ఉద్యోగులను తొలగించేందుకు రెడీ అయింది. గతేడాది సెప్టెంబర్ నాటికి మెటాలో దాదాపు 72,400 మంది పనిచేస్తున్నారు. వీరు అంతగా పనితీరు కనబరచలేక పోతున్నారని గుర్తించిన మెటా.. వారి స్థానంలో కొత్త వారిని తీసుకోవాలని నిర్ణయించినట్టు తెలిసింది. అంటే 5 శాతం మంది ఉద్యోగుల పై వేటు పడనుంది.

తక్కువ సామర్థ్యం కలిగిన వారిని తొలగించి.. వారి స్థానంలో కొత్త వారిని నియమించుకోబోతున్నట్టు మార్క్ జుకర్‌బర్గ్ స్వయంగా వెల్లడించారు. కంపెనీలో పనితీరు ఆధారిత కోతలు ఉంటాయని స్పష్టం చేశారు. కంపెనీ 'బలమైన ప్రతిభ' కలిగి ఉందని చెప్పడమే దీని ఉద్దేశమని పేర్కొన్నారు. కొత్త వ్యక్తులను తీసుకొస్తామని చెప్పారు.

## మోహన్‌బాబు వర్సిటీ వద్ద ఉద్రిక్తత

- మనోజ్ వస్తున్నారంటూ పోలీసుల మోహరింపు
- అప్పటిలో లోపల మోహన్‌బాబు, విష్ణు

**తిరుపతి:** మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. యూనివర్సిటీకి మంచు మనోజ్ వస్తున్నారనే సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.



అప్పటికే యూనివర్సిటీలో మోహన్ బాబు, మంచు విష్ణు ఉన్నారు. దీంతో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు యూనివర్సిటీ గేటు వద్ద వేచి ఉన్నారు. మంచు మనోజ్ కుటుంబ సమేతంగా హైదరాబాద్ నుంచి తిరుపతి చేరుకుని, రేణిగుంట ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డుమార్గంలో ర్యాలీగా మోహన్ బాబు యూనివర్సిటీకి బయల్దేరారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు యూనివర్సిటీ పరిసరాల్లో ఎవ్వరినీ అనుమతించలేదు. గేట్లను కూడా మూసివేయడంతో యూనివర్సిటీ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## పల్నాడు జిల్లాలో బెస్ట్ పోలీసులు వీరే!

**పల్నాడు, మహానాడు:** జిల్లాలో బెస్ట్ పోలీస్ స్టేషన్‌లుగా చిలకలూరిపేట నరసరావుపేట ఎంపికయ్యాయి. బెస్ట్ ఇన్వి స్టిగేషన్ అవార్డును సిఐ సుబ్బనాయుడు, బెస్ట్ సీఐగా వినుకొండ సి.ఐశోభన్ బాబు, బెస్ట్ సర్కిల్‌గా కారంపూడి నిలిచింది. బెస్ట్ ఎస్సైగా చిలకలూరిపేట ఎస్సై అనిల్ కుమార్, ఏఎస్ఐగా కోటేశ్వరరావు బెస్ట్ హెచ్. సీగా సుమన్ కుమార్, బెస్ట్ రైటర్ గా మని వర కుమార్, బెస్ట్ పీ.సీగా కిరణ్ రాజులకు ఎస్పీ శ్రీనివాసరావు అవార్డులు ప్రదానం చేశారు.



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 16, జనవరి 2025

# అందరికీ అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తాం

- **నారావారిపల్లెలో మంత్రి నారా లోకేష్ 56వ రోజు ప్రజాదర్బార్**


**నారావారిపల్లె, మహానాడు:** కూటమి ప్రభుత్వంలో అందరికీ అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల అనంతరం 56వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అనారోగ్యానికి గురైన తన తండ్రి వైద్యానికి సుమారు రూ.2 లక్షల వరకు ఖర్చయ్యాయని, సీఎం ఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేయగా తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సానుభూతి పరుడిననే కక్షతో గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన వి.లీలాకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికి పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తనకు సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూత అందించి ఆదుకోవాలని విన్నవించారు.

జర్మనీలో ఎంఎస్ చదువుతున్న తన కుమార్తె గురుతేజస్వినికి విదేశీ విద్యా దీవెన పథకం కింద ఆర్థిక సాయం అందించాలని తిరుపతి జిల్లా, రామచంద్రాపురం మండలం అనుప్పల్లి గ్రామానికి చెందిన ఆకా హైమావతి విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబానికి చెందిన తాను ప్రైవేటు బ్యాంకులో రుణం తీసుకుని తన కుమార్తెను ఉన్నత విద్య కోసం విదేశాలకు పంపానని, విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా ఆదుకోవాలని కోరారు. లోకోమోటర్ వైకల్యంతో బాధపడుతున్న తన కుమార్తెకు సదరన్ సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు పెన్షన్ మంజూరు చేయాలని కడప జిల్లా చెన్నూరు మండలం దౌలతాపురానికి చెందిన సీహెచ్ మాధవి విన్నవించారు. తిరుపతి జిల్లా, తిరుచానూరులోని వినాయకాపురంలో 120 మంది వరకు ఇళ్లు నిర్మించుకుని గత 43 ఏళ్లుగా నివాసం ఉంటున్నామని, పట్టా కోసం రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేదని మాజీ ఎంపీటీసీ ఎన్.అరుణాచలం ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన తమకు ఇళ్ల పట్టాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తన ఇద్దరు కుమారుల చదువు భారంగా మారిందని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన జే.బాలకిషోర్ కోరారు. ఎంబీయే చదివిన తన కుమారుడికి తిరుమల తిరుపతి దేవస్థానం నందు ఉద్యోగ అవకాశం కల్పించాలని చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం 104 దేవళంపేటకు చెందిన కె.జ్యోతిశెట్టి విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.














06


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 16, జనవరి 2025 ‖





ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌ని కలిసిన ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

# వదల బొమ్మాళి.. వదలా..

- త్వరలో బూత్ స్థాయి నుంచి పార్టీ పునర్నిర్మాణం..
- కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం
- నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలి
- ఫీడ్ బ్యాక్ తీసుకొని కష్టపడిన వారికి గుర్తింపునిస్తాం
- రెడ్ బుక్‌ను మర్చిపోలేదు... తన పని చేసుకుపోతోంది
- చంద్రగిరి ముఖ్యనేతలు, కార్యకర్తల సమావేశంలో లోకేష్

**నారావారిపల్లె, మహానాడు:** త్వరలో బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మాణం చేస్తాం, ఫిబ్రవరి నుంచి పార్టీని బలోపేతం చేసే పని ప్రారంభిస్తాం, పార్టీకోసం అధిక సమయం కేటాయిస్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో ముఖ్యనాయకులు, కార్యకర్తలతో మంత్రి లోకేష్ బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం అని



అన్నారు. క్లస్టర్, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో అందరిలో మూమెంట్ రావాలి. పార్టీకోసం కొంత సమయం కేటాయించాలి. నా చుట్టూ తిరగడం వల్ల పదవులు రావు. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయి. నాయకుల పనితీరుపై వాట్సాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో బాధ్యతగా వ్యవహరించాలి. పార్టీలో సంస్కరణలు తేవాల్సి ఉంది. టర్మ్ లిమిట్స్ ఉండాలి. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నేను మూడోసారి కొనసాగు తున్నాను. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీలో వ్యవస్థాగతంగా మార్పులు రావాలి. పొలిట్ బ్యూరోలో ప్రతి రెండేళ్లకు ఒకసారి 30శాతం కొత్తవారు రావాలి. అప్పుడే పార్టీలో మూమెంట్ వస్తుంది. అహర్నిశలు పాటుపడ్డ వారికే గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చాం. ఫీల్డ్‌లో ఏం జరుగుతుందో ఎప్పటిప్పుడు తెలుసుకుంటాం.

### రెడ్ బుక్ తనపని తాను చేసుకుపోతోంది

1994 తర్వాత తెలుగుదేశం పార్టీ(టీడీపీ) గెలవని నియోజకవర్గం చంద్రగిరి. ఈసారి భారీ మెజారిటీతో గెలిచాం. గత ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు ఇబ్బంది పడ్డారు. యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలను విజయవంతం చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమికి ఎన్నడూ లేనివిధంగా 164 సీట్లు ఇచ్చారు. మనం ఒళ్లు దగ్గరపెట్టుకొని పనిచేయాలి. ప్రజలు ఆశతో మనవైపు చూస్తున్నారు. వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మనం సేవలందించాలి. అహంకారంగా మాట్లాడకూడదు. రెడ్ బుక్ ను నేను మర్చిపోలేదు. తనపని తాను చేసుకుపోతుంది. యువగళంలో పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టారో నాకు తెలుసు. తప్పుచేసిన ఎవరినీ వదలే ప్రసక్తిలేదు. ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలామంది త్వరలో జైలుకు వెళ్తారు.

అనవసరంగా కేసులు పెట్టడం మన విధానం కాదు. సోషల్ మీడియా చూసి మీరు కంగారుపడి నన్ను కంగారుపెట్టొద్దు. తిరుపతి పార్లమెంటు పరిధిలో దొంగఓట్ల వ్యవహారాన్ని కూడా వదిలిపెట్టం. ఫిబ్రవరి నుంచి స్వర్ణాంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో పార్టీ కేడర్ అంతా భాగస్వాములు కావాలి. చంద్రగిరి నియోజకవర్గంలో సభ్యత్వం మంచిగా చేశారు, కష్టపడ్డారు. దేశచరిత్రలో ఏ ప్రాంతీయ పార్టీ చేయనివిధంగా కోటి సభ్యత్వం చేశాం. జనవరి 1నుంచే కోటిమందికి ఇన్సూరెన్స్ అమలవుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే కాల్ సెంటర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. అయిదు లక్షల బీమా ఇప్పించే బాధ్యత నాది. కార్యకర్తల పిల్లల భవిష్యత్తు గురించి అడుగుతున్నారు. ఇందుకోసం ఒక ప్రణాళిక రూపొందిస్తున్నాం. స్వయం ఉపాధిపై దృష్టిసారిస్తున్నాం.

### చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

మనం చేసింది చెప్పుకోవాల్సిన అవసరం ఉంది..అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్‌ను మనం ఒకేసారి వెయ్యి పెంచి నాలుగు వేలు చేశాం. గత ప్రభుత్వం వెయ్యి పెన్షన్ పెంచడానికి అయిదేళ్లు పట్టింది. వికలాంగులకు మూడు వేల నుంచి ఆరు వేలు చేశాం. భారతదేశంలో ఇంత పెద్దమొత్తంలో పెన్షన్ ఏ రాష్ట్రంలో ఇవ్వడం లేదు. అన్నక్యాంటీన్లు పెట్టాం, గ్యాస్ ఉచితంగా ఇస్తున్నాం. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రాధాన్యత క్రమంలో బాబు సూపర్ 6 హామీలు నెరవేర్చితీరుతాం. నిరుద్యోగ యువత కోసం మెగా డిఎస్సీ ప్రకటించాం, త్వరలో నోటిఫికేషన్ ఇస్తాం. జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తాం. గత ప్రభుత్వంలో ఏర్పడిన గుంతలు పూడ్చడానికి రెండు వేల కోట్లు ఖర్చయింది. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాం. సంక్షేమం, అభివృద్ధి రెండు జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళుతున్నాం. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం మద్దతు నిస్తోంది. ఇంకా సిబ్బంది బకాయిలు 7వేల కోట్లు క్లియర్ చేయాల్సి ఉంది. వారిలా మనం పరదాలు కట్టుకుని తిరగడం లేదు, అడిగినవారికి సమాధానం చెబుతున్నాం.

### కూటమిలో మనది పెద్దన్నపాత్ర

కూటమి ప్రభుత్వంలో మనది పెద్దన్న పాత్ర, మిత్రధర్మంతో పనిచేస్తున్నాం. కొంతమంది ఆవేశంతో మాట్లాడినా ఓర్పుగా ఉండాలి. ఆవేశపడితే రాష్ట్రం, ప్రజలు నష్టపోతారు. ఈ అయిదేళ్లు ఓపికగా, సంయమనంతో రాష్ట్రాన్ని ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. కొన్నిసార్లు ఇబ్బందికరమైన పరిస్థితులు ఉంటాయి. కలిసికట్టుగా ముందుకెళితేనే సత్ఫలితాలు వస్తాయి. ప్రజాసమస్యల పరిష్కారానికి నేను ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నాను. 1985తర్వాత గెలవని మంగళగిరిలో 2019లో పోటీచేసి నేను ఓడిపోయాను, ఆ తర్వాత గ్రామ, మండలస్థాయిలో పార్టీని ప్రక్షాళన చేశాం.

ప్రజల్లో మమేకమై పనిచేసి, వారి మనసు గెలిచాం, సొంత నిధులతో 29 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశాం. కార్యకర్తలకు కష్టమొచ్చినపుడు నిలబడ్డా, వారు నా వెనుక నిలబడ్డారు. ఇటీవల ఎన్నికల్లో రాష్ట్రంలోనే మూడోసారి భారీ మెజారిటీతో గెలిచా. నన్ను, చంద్రబాబును



ఓడించడానికి కుప్పం, మంగళగిరిలో ఓటుకు 4వేల చొప్పున 150 కోట్లు ఖర్చుపెట్టారు. అయితే, ప్రజలు అన్నీ గమనిస్తుంటారు. నేను భారీ మెజారిటీతో గెలిచినా 20బూత్ లలో మైనస్ వచ్చింది. ఆ బూత్ లపై ఇప్పుడు దృష్టి పెట్టాం. ఎన్నికల్లో గెలిచాక అనునిత్యం ప్రజల్లో ఉంటూ



సేవలందిస్తున్నా. ప్రజాదర్బార్ నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నాను.

### నెలాఖరుకు నామినేటెడ్ పోస్టులు భర్తీచేస్తాం

ఈ నెలాఖరుకు నామినేటెడ్ పోస్టులన్నీ భర్తీచేస్తాం. ఏఎంసీలను కూడా త్వరలో నియమిస్తాం. సీనియర్లు, జూనియర్లను సమానంగా ప్రోత్సహిస్తాం. పనిచేసేవాళ్లను గౌరవిస్తాం. గతంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ, సభత్వనమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న కేడర్‌కు గుర్తింపునిస్తాం. పనితీరు ఆధారంగా పదవులు ఇస్తాం. అనేక మోడళ్లు తీసుకుని కార్యకర్తల బలోపేతానికి కృషిచేస్తాం. ప్రజలు, వెంకటేశ్వరుని ఆశీస్సులతో ముందుకెళదాం. పంచాయితీ ఎన్నికలు రాబోతున్నాయి, అప్రమత్తంగా పనిచేయండి. పెన్షన్, గ్యాస్ వంటి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లండి.

అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది. కార్పొరేషన్ లో విలీనం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని కొందరు చెబుతున్నారు.



పాత పంచాయితీలను కొనసాగించేలా చర్యలు తీసుకుంటాం. రాజకీయాల్లో అతిగా మాట్లాడిన వారిని ప్రజలు క్షమించరు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం. గతంలో టీవీ ఆన్ చేస్తే బూతులు, దాడుల వార్తలు ఉండేవి. ప్రత్యర్థులపై కక్షసాధింపు మన విధానం కాదు, వారిని రాజకీయంగానే ఎదుర్కొందాం. సమస్య తలెత్తినపుడు అలిగి ఇంట్లో కూర్చుంటే పార్టీకి ద్రోహం చేసిన వారవుతారు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకొని ముందుకు సాగాలని మంత్రి లోకేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ప్రముఖ జర్నలిస్ట్ గోసాల ప్రసాద్ మృతి

**కాకినాడ, మహానాడు:** ప్రముఖ జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకుడు గోసాల ప్రసాద్ బుధవారం తెల్లవారుజామున కాకినాడలోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. ఇంటి నుండి బయటకు వస్తుండగా ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. ఆయన పూర్తి పేరు గోసాల వెంకట సోమేశ్వర దైవ ప్రసాద్. 1961 ఆగస్ట్ 25వ తేదీన అంబేద్కర్ కోనసీమ జిల్లా నేదునూరు గ్రామంలో జన్మించారు. ప్రసాద్ తండ్రి ఉద్యోగరీత్యా కాకినాడ, విజయనగరంలలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. 1984లో విజయ నగరంలో 'ఆంధ్రప్రభ' కరెస్పాండెంట్‌గా జర్నలిజంలో ప్రవేశించిన ప్రసాద్ విశాఖపట్నంలో బ్యూరో చీఫ్ గా, హైదరాబాద్‌లో బిజినెస్ డెస్క్ ఇన్‌ఛార్జి ఆంధ్రప్రభకు సేవలందించారు.



2003-2005 మధ్యలో అమలాపురంలో 'గోదావరి' దినపత్రిక సలహాదారుగా వ్యవహరించారు. 2005 నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ అధికార మాసపత్రిక 'ఆంధ్రప్రదేశ్'కు ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ గా సేవలందించారు. 2014లో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ప్రభుత్వ హయాంలో వైద్య, ఆరోగ్య శాఖ మాసపత్రిక 'ఆరోగ్యమస్తు' ఎడిటర్ గా పని చేశారు. 2019-24 మధ్యలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, జగన్మోహనరెడ్డి అరాచక పాలనపై వివిధ టీవీ చానళ్ళలో బలంగా గళం విప్పారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారిక మాసపత్రిక 'ఆరాధన' ఎడిటర్ గా ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. జర్నలిస్టుగా పని చేస్తూనే ప్రముఖ రాజకీయ నాయకులకు సలహాదారుగా ప్రసాద్ సేవలందించే వారు. రాజకీయ ప్రముఖులు పూసపాటి ఆనంద గజపతి రాజు, అశోక్ గజపతి రాజు, కిమిడి కళా వెంకటరావు, బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, ఆనం రామనారాయణ రెడ్డి తదితరులకు ప్రసాద్ అత్యంత సన్నిహితులు.

ప్రసాద్ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ సంతాపం ప్రకటించారు. జర్నలిస్టుగా, రాజకీయ విశ్లేషకునిగా ప్రసాద్ సేవలను వారు కొనియాడారు.

### ప్రసాద్ మృతి పట్ల 'గోదావరి' టీం సంతాపం

ప్రముఖ జర్నలిస్ట్ గోసాల ప్రసాద్ మృతి పట్ల టీడీపీ మీడియా కో ఆర్డినేటర్, గోదావరి దినపత్రిక ఎడిటర్ బోళ్ళ సతీష్ బాబు సంతాపం వ్యక్తం చేశారు. అమలాపురంలోని గోదావరి కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ప్రసాద్ సేవలను కొనియాడి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. గోదావరి దినపత్రిక స్థాపనకు ప్రసాద్ అందించిన సహకారం, పత్రిక పురోగతికి సలహాదారుగా ఆయన అందించిన ప్రోత్సాహన్ని గోదావరి టీం గుర్తు చేసుకున్నారు. ప్రసాద్ ఆత్మ శాంతికి భగవంతుని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### ప్రసాద్ మృతి పట్ల నారా లోకేష్ సంతాపం

సీనియర్ పాత్రికేయులు, రాజకీయ విశ్లేషకులు గోశాల ప్రసాద్ మృతిపట్ల సంతాపం తెలియజేస్తున్నాను. వారి మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది. నాలుగు దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో పనిచేసిన ప్రసాద్ అందరికీ సుపరిచితులు. టీవీ చర్చా కార్యక్రమాల్లో పాల్గొని తనదైన విశ్లేషణలతో గత ప్రభుత్వ విధ్వంస విధానాలను తీవ్రంగా నిరసించారు. ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యున్నతికి కృషిచేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాను అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్రపతి ముర్ముకు బాల కోటయ్య లేఖ

**అమరావతి, మహానాడు:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య బుధవారం లేఖ రాశారు. ఇటీవల ఎస్టీ కులానికి చెందిన పులివెందుల డిఎస్పీ మురళి నాయక్‌ను 'తాను అధికారంలోకి రాగానే అంతు చూస్తాను' అని వేలు చూపి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెదిరించిన సంఘటనపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ యాక్ట్ ద్వారా కేసు నమోదు చేసి విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని బాలకోటయ్య లేఖలో కోరారు. లేఖను ఇమెయిల్ ద్వారా రాష్ట్రపతికి పంపారు. లేఖ యథాతథంగా...



భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముకి,

ఆంధ్రప్రదేశ్ అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య వ్రాస్తున్న లేఖ

విషయం: మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన డిఎస్పీ మురళీనాయక్ ను బెదిరించుట గూర్చి,

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఎస్సీ ,ఎస్టీ ఎట్రాసిటీ యాక్ట్ ద్వారా చర్యలను కోరుట గూర్చి...

అమ్మా!

పోతుల బాలకోటయ్య అను నేను ఆంధ్రప్రదేశ్ అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడను. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వాడను. గత 30 ఏళ్ళుగా ఏపీలో ఎస్సీ, ఎస్టీ కులాలపై దశాబ్దాలుగా జరిగిన, జరుగుతున్న అణచివేతలు, హింస, దౌర్జన్యాలపై చట్టపరమైన చర్యలు కోరుతూ ప్రజాస్వామికంగా పోరాడుతున్న వాడను.

అమ్మా,

ఇటీవల ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన స్వగ్రామమైన పులివెందులకు వెళ్ళారు. ఆయన బంధువు అభిషేక్ రెడ్డి అంత్యక్రియలలో పాల్గొని తిరుగు ప్రయాణంలో వెళుతూ, ఎస్టీ కులానికి చెందిన పులివెందుల డిప్యూటీ సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిఎస్పీ) మురళీ నాయక్‌ను పిలిచి తన పార్టీ వారిపై కేసులు పెడుతున్నావు? జాగ్రత్త. నేను అధికారంలోకి రాగానే నీ అంతు చూస్తాను అంటూ వేలు చూపించి బెదిరించారు. ఒక మాజీ సీఎం అలా అందరి ముందు హెచ్చరిక చేస్తుంటే, క్రింది కులానికి చెందిన మురళీ నాయక్ పోలీసు అధికారై ఉండి కూడా ఏమీ మాట్లాడలేక మౌనంగా ఉండిపోయారు. దీనిని బట్టి పులివెందులలో వైయస్ జగన్మోహన్ రెడ్డి సామాజిక వర్గాల పెత్తనం ఏంటో, వారి పెత్తందారీ అహంకారం ఏమిటో అవగతమవుతోంది.


క్రింది కులాలపై పాలకుల, పెత్తందార్ల అణచివేతల నిర్మూలన కోసమే గత ప్రభుత్వాలు, రాజ్యాంగ నిపుణులు 1989లో ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ యాక్ట్ తీసుకు వచ్చారు. ఈ చట్టం సామాజిక అణచివేత కులాలకు రక్షణ చట్టంగా ఉంటుందని కాంక్షించారు. ఇలాంటి చర్యలు, హెచ్చరికల ద్వారా చట్ట ప్రయోజనం నిరర్థకమైనట్టే అని భావిస్తున్నాను. మాజీ ముఖ్యమంత్రిగా చట్టాల గూర్చి అవగాహన ఉండి కూడా, పోలీసు అధికారిని బెదిరించటం ఎలాంటి ప్రజాస్వామిక చర్యో పరిశీలించగలరని మనవి. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఏపీలో ఎస్సీ, ఎస్టీ కులాలపై హత్యలు, అత్యాచారాలు, శిరోముండనాలు, మూత్ర విసర్జన సంఘటనలు లెక్కకు మించి జరిగాయి.

దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ అచ్చెన్న వంటి వారు రాజ్యహింస కారణంగా మృతి చెందారు. నంద్యాల నాగమ్మ, పులివెందుల మహాలక్ష్మి లాంటి ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ మహిళలపై అఘాయిత్యాలు జరిగాయి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఏ ఒక్క సంఘటనపై కూడా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా ఎలాంటి చర్యలు కానీ, విచారణకు కానీ ఆదేశించలేదని తెలియజేసేందుకు చింతిస్తున్నాను.

తాజాగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పులివెందుల డిఎస్పీని బెదిరించిన సంఘటనపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ యాక్ట్ ద్వారా ఆయనపై కేసు నమోదు చేసి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణను చేపట్టేలా ఆదేశాలు ఇవ్వవలసిందిగా, తద్వారా ఎస్సీ, ఎస్టీల రక్షణ, భద్రత చట్టం అవశ్యకత గూర్చి చాటి చెప్పవలసినదిగా తమ ఘనతను మిక్కిలి ప్రార్థిస్తున్నాను.

## గాయపడ్డ వారిని ఆస్పత్రిలో చేరిస్తే రూ. 25,000!

**న్యూఢిల్లీ:** రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారిని గోల్డెన్ అవర్ (తొలి గంట) లో ఆస్పత్రికి చేరిస్తే ఇచ్చే రివార్డును కేంద్రం పెంచనుంది.. గుడ్ సమరిటన్స్ (ఉత్తమ పౌరులు) కు ప్రస్తుతం ఇచ్చే 5 వేలను 25 వేలకు పెంచుతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. గాయపడ్డ గంటలో చికిత్స అందితే బాధితులు కోలుకునే అవకాశం ఎక్కువ. అందుకే దీన్ని గోల్డెన్ అవర్ అంటారు. కేసులు, తదితర భయాలతో క్షతగాత్రులను చాలా మంది ఆస్పత్రులకు తీసుకెళ్లట్లేదు.



## వేర్వేరు ఘటనల్లో ఇద్దరు బాలురు మృతి

**చంద్రగిరి, మహానాడు:** సంక్రాంతి పండుగ వేళ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. వేర్వేరు ఘటనల్లో ఇద్దరు బాలురు మృతి చెందడంతో ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది. పట్టణం బీడీ కాలనీకి చెందిన సమీర్ అనే బాలుడు మరో స్నేహితుడితో కలిసి గాలిపటం(పతంగి) ఎగురవేస్తుండగా, ఆ స్నేహితుడు ప్రమాదవశాత్తు కిందపడటంతో గాయపడ్డాడు. దీంతో గాయపడిన ఆ బాలుడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. గాయపడిన బాలుడి పక్కనే ఉన్న సమీర్‌ను మేనమామ కోపంతో గదిలో పెట్టి గొళ్లెం వేశాడు. మళ్లీ తిరిగి వచ్చిన తర్వాత కొడతాడన్న భయంతో సమీర్ (12) గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరోపక్క మదనపల్లె గ్రామంలో ఓ బాలుడు గాలిపటం ఎగురవేస్తున్న క్రమంలో కరెంటు షాక్ కొట్టడంతో మృతి చెందాడు. ఈ ఘటనలతో పండుగ పూట ఆ బాలుర కుటుంబాల్లో విషాదం నెలకొంది.



జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 16, జనవరి 2025 ||









నారావారిపల్లెలోని నివాసం వద్ద ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్, బసవతారకం గార్ల విగ్రహాలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , భువనేశ్వరి . కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్ , బ్రహ్మణి , కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తలు. అనంతరం తల్లిదండ్రుల సమాధి వద్ద నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కుటుంబ సభ్యులు. అంతకుముందు గ్రామ దేవత గంగమ్మ, నాగాలమ్మలకు పూజలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కుటుంబ సభ్యులు.











# గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించిన సంక్రాంతి సంబరాలు

**విశాఖపట్నం, మహానాడు:** తరాలు మారుతున్నా, వన్నె తరగని సంస్కృతి, సంప్రదాయాలను విలువలు తగ్గకుండా కాపాడుకుంటూ కొనసాగించవలసిన అవసరాన్ని కంఫర్ట్ హోమ్స్ నివాసితులు తేటతెల్లం చేశారు. తెలుగు నేల పెద్ద పండుగగా భావించే భోగి, సంక్రాంతి, కనుమ సంబరాల్ని 95వ వార్డు పరిధిలోని పురుషోత్తపురం నివాసితులు అంగరంగ వైభవంగా జరుపుకొన్నారు. వేకువజామున, ఆరు బయట సంప్రదాయబద్ధంగా భోగి మంటను వేసి సందడి చేశారు. నింగిలోన చుక్కల్ని నేలకు దిగేలా, రంగవల్లికల్ని తీర్చిదిద్దిన శ్రీ విజయ గణపతి దేవాలయం ప్రాంగణం ముందు "అయ్యగారికి దండం పెట్టు... అమ్మగారికి దండం పెట్టు" అంటూ.. గంగిరెద్దుల వాళ్ళ ఆదేశాలతో బసవన్నల దీవెనలు... హరిదాసు" హరిలో రంగ హరీ" కీర్తనామృతంతో ఆబాలగోపాలం ఆనంద పరవశులయ్యారు. కాంక్రీట్ జంగిల్ వంటి నగరంలోనూ గ్రామీణ వాతావరణం ప్రతిబింబిస్తూ కొనసాగిన అంబరాన్నంటిన సంబరాలు ప్రతి ఒక్కరిలోనూ కొంగ్రొత్త ఆశల్ని రగిలించాయి. కంఫర్ట్ హోమ్స్ నివాసితుల సంఘం, ఆలయ కమిటీ కార్యవర్గం నేతృత్వంలో ఈ వేడుకలు నిర్వహించారు.

# మహా కుంభమేళాలో 5.5 కోట్ల మంది పుణ్యస్నానాలు

**ప్రయాగ్‌రాజ్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ జిల్లా సంగం నది ఒడ్డున జరుగుతున్న మహా కుంభమేళాలో ఇప్పటి వరకు 5.5 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ ఆధ్యాత్మిక ఉత్సవం ఈ నెల 13 నుండి ప్రారంభమైంది. ప్రతిరోజూ కోట్లాది మంది త్రివేణి సంగమంలో స్నానాలు చేస్తున్నారు. మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా తెల్లవారు జామున మూడు గంటల నుంచే వివిధ అఖాడాల నుంచి సాధువులు వేలాదిగా తరలివచ్చారు.

తొలి రోజున 1.75 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేయగా.. సంక్రాంతి ఒక్కరోజునే మొత్తం 3.5 కోట్ల మంది భక్తులు అమృత స్నానాలు చేశారు. రెండు రోజుల్లోనే 5.5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌లో



పవిత్ర స్నానాలు ఆచరించినట్టు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. 144 ఏళ్లకు ఒకసారి మాత్రమే వచ్చే అరుదైన కుంభమేళా కావడంతో దేశవిదేశాల నుంచి భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు భారీగా తరలివస్తున్నారు. 45 రోజుల పాటు జరగనున్న మహా కుంభమేళా ఫిబ్రవరి 26న ముగియనుంది.

వణికించే చలిని, దట్టమైన పొగమంచుని లెక్కచేయకుండా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించేందుకు మూడోరోజున పెద్ద ఎత్తున హాజరయ్యారు. మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా బ్రహ్మముహూర్తంలో "అమృత స్నానం" కోసం తెల్లవారుజామున మూడు గంటల సమయంలోనే లక్షలాదిగా భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తారు.



ముందుగా శంభు పంచాయతీ అటల్ అఖాడా, పంచాయతీ అఖాడా మహానిర్వాణీకి చెందిన సాధువులు అమృత స్నానాలు ఆచరించారు. తర్వాత వివిధ అఖాడాల నుంచి ఊరేగింపుగా తరలివచ్చిన సాధువులు, నాగసాధువులు, అఘోరాలు పవిత్ర స్నానాలు చేశారు.

### మహాకుంభంలో అమృత స్నానం ప్రాముఖ్యత

మహాకుంభ సమయంలో చేసే అమృత స్నానాలు ప్రత్యేక తేదీల్లో చేస్తారు. ఈ ప్రత్యేక తేదీలు గ్రహాల కదలిక, ప్రత్యేక స్థానం ఆధారంగా నిర్ణయిస్తారు. మహాకుంభ సమయంలో ఎవరైతే అమృతంలో స్నానం చేస్తారో వారి పాపాలన్నీ నశించి పుణ్యఫలితాలను పొందుతారు. ఈ సమయంలో అమృతంతో స్నానం ఆచరిస్తే మోక్షం లభిస్తుంది ప్రతీతి. 45 రోజుల పాటు అంటే ఫిబ్రవరి 26 వరకూ జరగనున్న మహా కుంభమేళాలో మొత్తం ఆరు పుణ్యస్నానాలు ఉంటాయి. వాటిలో మూడు అమృత స్నానాలు. వీటిని షాహీ స్నాన్ అని వ్యవహరిస్తారు.

### మహా కుంభమేళా 2025 అమృత స్నానం తేదీలు

మొదటి రాజ స్నానం జనవరి 13న పుష్య పూర్ణిమ నాడు. ఇప్పటికే ముగిసింది. రెండోతేదీ జనవరి 14 మకర సంక్రాంతి. ఇదీ ముగిసింది. మూడోది మౌని అమావాస్య జనవరి 29 నాడు జరుగుతుంది. నాలుగోది వసంత పంచమి పురస్కరించుకుని ఫిబ్రవరి మూడోతేదీన జరుగుతుంది. ఐదో రాజ స్నానం మాఘ పూర్ణిమ సందర్భంగా ఫిబ్రవరి 12న జరుగుతుంది. ఫిబ్రవరి 26 మహాశివరాత్రి నాడు చివరి రాజ స్నానం ఉంటుంది.

# రైతులు సంతోషంగా ఉంటేనే సమాజానికి మేలు

- **జీఎంసీ సంక్రాంతి సంబరాల్లో ఎంపీ లావు కృష్ణదేవరాయలు**

**గుంటూరు, మహానాడు:** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మునిసిపల్ క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. గంగిరెద్దుల, ఎద్దుల ప్రదర్శనలు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, కర్రసాము, కోలాటం (మహిళలు, పురుషులు), స్టార్ మ్యూజికల్ నైట్, కాంతారా యాక్ట్, జగలర్స్ షో, బటర్ ఫ్లై, రోబో యాక్ట్ ప్రదర్శనలతో ఎన్టీఆర్ స్టేడియం గ్రామీణ వాతావరణ శోభతో అలరారింది. సంబరాల్లో ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ పాల్గొన్నారు.

కనుమ పండుగరోజు బుధవారం గాలిపటాలు ఎగరేయడం, ప్రాసమణి ప్రోగ్రామ్, మ్యాజిక్ షో(ఇల్ యూజన్ షో), క్లాసికల్, ఫోక్ డ్యాన్స్(ఖలీల్), వాసవి ఆర్కెస్ట్రా వారి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సంద ర్భంగా నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు మాట్లాడతూ నగరాల్లో నివసించే ప్రతి ఒక్కరీ మూలాలు గ్రామాలతో ముడిపడి ఉంటాయని, రైతులు సంతో షంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుంద న్నారు. ఈ ఏడాది వర్షాలు కురిసి పంటలు బాగా పండాయని, పండిన పంటలకు తగిన గిట్టుబాటు ధర అంది రైతుల ఇంట క్రాంతి ఈ సంక్రాంతి ఇవ్వాలని ఆకాంక్షించారు. సత్తెనపల్లి శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నగరంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే ప్రతి ఇంట ఆనంద క్రాంతి వెల్లివిరియడమని, ఇటువంటి సంబరాలు ప్రతి ఏడాది జరగాలని కోరారు.

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ



సంబరాల్లో ప్రతి రోజు వయస్సుతో సంబంధం లేకుండా వేల మంది ప్రజలు హాజరై ఆనందించారన్నారు. జీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ తెలుగు సంస్కృతీసంప్రదాయాలను సంక్రాంతి సంబరాల ద్వారా నేటి తరానికి జీఎంసీ అందించడం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాస రావు, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, సీఎంఓహెచ్ డాక్టర్ అమృత, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఈ.వరప్రసాద్, కె.కోటేశ్వరరావు, వి.పద్మజ, బాలాజీ, మీరావలి, చిస్టి, నిర్వహణ కమిటీ సభ్యులు డి.శ్రీనివాసరావు, విజయ లక్ష్మి, కాశయ్య, నసీర్ అహ్మద్, లోకేశ్వరరావు, ఉషారాణి, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.





# మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలి

- **చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**వినుకొండ, మహానాడు:** మహిళలు సాధికారత సాధిస్తూ.. అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆకాంక్షించారు. శ్రీ నందమూరి తారక రామారావు మెమోరియల్, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గన్నమనేని వెంకయ్య జ్ఞాపకార్థం ముప్పాళ్లలో 20వ రాష్ట్రస్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జీవీ పోటీల్లో పాల్గొన్న మహిళలు, యువతులను అభినందించారు. మూడు విభాగాల ముగ్గుల్లో ఐదుగురి చొప్పున ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేశారు.రాపర్ల జగ్గారావు మిత్రమండలి పర్యవేక్షణలో ఈ ముగ్గుల పోటీలు జరిగాయి. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ముగ్గులు వేయడం ద్వారా సృజనాత్మకత పెరుగుతుందని, అవి పండ గకు కూడా వన్నె తెస్తాయన్నారు. పండగల ద్వారా సంస్కృతి, సంప్రదాయాలు సజీవంగా ఉంటాయని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వ హించడం ద్వారా నేటితరం యువతకు పండగల ఆవశ్యకత, విశిష్టత తెలియజేయొ చ్చని, జీవితంలో ఎంత ఎదిగినా సంప్రదా యాలు మరవొద్దని సూచించారు.





కుటుంబ సమేతంగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నిమ్మాడలో గోవులకు పూజలు చేసిన మంత్రి అచ్చెన్నాయుడు



రాహుల్‌తో... షర్మిళ భేటి... ఎపిలో పార్టీ బలోపేతంపై చర్చ...!








# 'ప్రబల'ను రాష్ట్ర పండగగా గుర్తించండి

**జగ్గన్న తోట, మహానాడు:** ప్రతి సంవత్సరం కనుమ నాడు జరిగే ప్రబల తీర్థం అనేది 400 ఏళ్ల నాటి ప్రాచీనమైన పండుగ. ముఖ్యంగా జగ్గన్న తోటలో జరిగే ప్రభల తీర్థం వీక్షించడానికి కొన్ని లక్షల మంది ప్రజలు అనేక జిల్లాల నుండి వస్తుంటారు. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు అమలాపురం ఎంపీ గంటి హరీష్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారా యణ, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి హాజరయ్యారు. దీనిని రాష్ట్ర పండుగగా మార్చడానికి తగిన ప్రయత్నాలు చేయమని వినతిపత్రాన్ని ఉత్సవ కమిటీ తేజస్వికి అందించారు. ఇటువంటి వేడుకలు కచ్చితంగా రాష్ట్రానికి చాలా ముఖ్యమైనవని వాటిని గుర్తించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకువెళ్ళారు. రాష్ట్ర పండుగ మార్చేందుకు కృషి చేస్తానని తేజస్వి తెలిపారు.

# కువైట్‌లో చిక్కుకున్న మహిళను లోకేష్ సాయం

- **క్షేమంగా స్వస్థలానికి చేరిన వరగంటి సుగుణ**

**అమరావతి, మహానాడు:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఏజెంట్ చేతిలో మోసపోయి కువైట్ లో చిక్కుకున్న మహిళను రక్షించి క్షేమంగా స్వస్థలానికి చేర్చారు. జీవనోపాధి కోసం తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం గ్రామానికి చెందిన వరగంటి సుగుణ కువైట్ వెళ్లారు. అయితే, అక్కడకు వెళ్లిన తర్వాత అనేక ఇబ్బందులు పడుతున్నానని, ఏజెంట్ మోసం చేశారని ఎక్స్ వేదికగా ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.




తీవ్ర అనారోగ్యం బారినపడిన తాను తిండిలేక అల్లాడుతున్నానని, ఎలాగైనా రక్షించి స్వస్థలానికి చేర్చాలని వీడియో ద్వారా మంత్రి నారా లోకేష్ ను విజ్ఞప్తి చేశారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి లోకేష్.. తన టీం ద్వారా వరగంటి సుగుణను క్షేమంగా రాష్ట్రానికి తీసుకువచ్చి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. సాయం అడిగిన వెంటనే స్పందించి అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్ కు సుగుణ, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 16, జనవరి 2025 ||

# ‘నారి నారి నడుమ మురారి’

చార్మింగ్ స్టార్ శర్వా 37వ మూవీ చశర్వా37, సామజవరగమన ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో చిత్రీకరణ జరుగుతోంది. అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్మెంట్స్ పై రామబ్రహ్మం సుంకర, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి నిర్మించిన ఈ చిత్రం జాయ్ ఫుల్ హిలేరియస్ రైడ్ గా ఉండబోతోంది. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ చిత్రానికి ‘నారీ నారీ నడుమ మురారి’ అనే టైటిల్ రివిల్ చేశారు. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఈ సినిమా ఫస్ట్ లుక్ ను లాంచ్ చేశారు. ఈ టైటిల్ సినిమా మెయిన్ బ్యాక్ డ్రాప్ ని తెలియజేస్తుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ హీరో డైలామాని చూపిస్తుంది. సాక్షి వైద్య, సంయుక్త మధ్య శర్వా గందరగోళ పరిస్థితిలో చిక్కుకున్నట్లు కనిపిస్తుంది. పోస్టర్‌లో ఇద్దరు అమ్మాయి శర్వా చెవుల్లో అరవడం, అతను చెవులను మూసుకోవడం కనిపిస్తోంది. కాగితాలు ఎగురుతూ గందరగోళం, హ్యూమర్ ని యాడ్ చేస్తున్నాయి. ఈ సన్నివేశం ఒక లైటర్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ కోసం టోన్ ని సెట్ చేస్తుంది. శర్వా ట్రెండీ దుస్తులలో ఎట్రాక్టివ్ గా కనిపిస్తుండగా, సాక్షి వైద్య, సంయుక్త ఇద్దరూ మెరుస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ జాయ్ ఫుల్ వైబ్‌ను కనిపిస్తోంది, ఈ చిత్రం యువత, కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునేలా వుంటుంది.





## మూడో షెడ్యూల్ షూటింగ్‌లో “కిల్లర్”

“శుక్ర”, “మాటరాని మౌనమిది”, “ఏ మాస్టర్ పీస్” వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ “కిల్లర్” అనే సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తుండగా.. మరో ఇద్దరు హీరోలుగా విశాల్ రాజ్, గౌతమ్ యాక్ట్ చేస్తున్నారు. ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. “కిల్లర్” పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. ఈ సినిమా మూడో షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ షెడ్యూల్ లో లీడ్ ఆర్టిస్టులంతా పాల్గొంటున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలను ఈ తాజా షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు.



## మోగ్లీ 2025 నుంచి జాస్మిన్‌గా సాక్షి సాగర్

తన తొలి చిత్రం కలర్ ఫోటోతో జాతీయ అవార్డును గెలుచుకుని యంగెస్ట్ దర్శకుడిగా గుర్తింపు పొందిన సందీప్ రాజ్ మరో ఎమోషనల్ రిచ్ స్టోరీతో వస్తున్నారు. మోగ్లీ 2025 టైటిల్ తో రూపొందుతున్న ఈ చిత్రంలో యంగ్ ట్యాలెంటెడ్ రోషన్ కనకాల హీరోగా నటిస్తున్నారు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కాంటెంపరరీ లవ్ స్టోరీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ టి.జి. విశ్వ ప్రసాద్ , టీజీ కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. ఈ చిత్రంలో హీరోయిన్ గా డెబ్యుటెంట్ సాక్షి సాగర్ మదోల్కర్ నటిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన మేకర్స్ జాస్మిన్ గా హీరోయిన్ సాక్షి సాగర్ మదోల్కర్ పాత్రని పరిచయం చేశారు. ఇంటెన్స్ అండ్ పవర్ ఫుల్ లుక్ లో త్రిశూలం పట్టుకొని ఆదిశక్తిగా కనిపించిన సాక్షి మదోల్కర్ ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఈ పోస్టర్ సినిమాలో ఆమె క్యారెక్టర్ పై చాలా క్యురియాసిటీని పెంచింది.

## “రాజా సాబ్” వచ్చేశాడు


రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ “రాజా సాబ్”. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో “రాజా సాబ్” సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా “రాజా సాబ్” సినిమా నుంచి శుభాకాంక్షలు చెబుతూ కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. పండుగ కళ కనిపిస్తున్న ఈ పోస్టర్ లో ప్రభాస్ లుక్ ఆకట్టుకుంటోంది. సూపర్ హిట్ సినిమాలు నిర్మిస్తున్న ప్రెస్టీజియస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ “రాజా సాబ్” సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్ గా ప్రొడ్యూస్ చేస్తోంది. “రాజా సాబ్” సినిమాను అందరికీ గుర్తుండిపోయేలా రూపొందిస్తున్నారు దర్శకుడు మారుతి.





## అబ్బాయి అమ్మాయిగా మాస్‌కా దాస్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ‘లైలా’. ఈ సినిమా ఫస్ట్-లుక్ పోస్టర్ ఫస్ట్ సింగిల్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ అమ్మాయి- అబ్బాయిగా కనిపించనున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ మూవీ నుంచి ఇప్పటికే ను మోడల్ నిరిలీజ్ చేశారు. సంక్రాంతి సందర్భంగా, మేకర్స్ ఫీమేల్ లుక్ ని రిలీజ్ చేశారు. పోస్టర్‌లో విశ్వక్సేన్ అని గుర్తించడం కష్టం, ఎందుకంటే అతను అద్భుతమైన మేకప్ తో అచ్చు అమ్మాయిలా కనిపిస్తున్నారు చుట్టూ తిరుగుతున్న సీతాకోకచిలుకలు ఎగురుతూ, లైలా పెదవులపై వేలుతో నిశ్శబ్దాన్ని వ్యక్తపరిచే సింబాలిక్ ఫోజ్ లో కనిపిస్తుంది. పింక్ కలర్ థీమ్ అమ్మాయి ఎలిగెన్స్ ని జోడిస్తుంది. లైలా పాత్రలో విశ్వక్ సేన్ అద్భుతంగా ట్రాన్స్ ఫర్మేషన్ కావడం ఆకట్టుకుంటుంది. ఈ సినిమా టీజర్‌ను జనవరి 17న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.




## విజువల్ వండర్ “కుంభస్థలం”

ఏకెఎస్ ఫిలిమ్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కుతున్న చిత్రం కుంభస్థలం. రాకీ శర్మన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు, అజార్ షైక్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అజయ్ ఘోష్, అర్చన, దివి, బాహుబలి ప్రభాకర్, నాగ మహేష్, బలగం సంజయ్, చిత్రం శ్రీను, వెంకటేష్ ముమ్మిడి, వినోద్ కుమార్ ఆల్వ, దిల్ రమేష్ తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. డివైన్ మైతలజికల్ జానర్ లో తెరకెక్కుతున్న కుంభస్థలం సినిమా టైటిల్ పోస్టర్ ను సంక్రాంతి సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేశారు. దాదాపు సగం వరకు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ఏప్రిల్ లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. పుణె, ముంబై, అలీ బాగ్, మహాభళేశ్వర్, హైదరాబాద్ లలో అందమైన లొకేషన్స్ లో ఈ మూవీని షూట్ చెయ్యడం జరిగింది. గ్రాఫిక్స్, యానిమేషన్స్ , విఎఫ్ఎక్స్ ఈ సినిమాలో ప్రధానంగా హైలెట్ కాబోతున్నాయి. అందుకు ఎక్కడా రాజీ పడకుండా నిర్మాత అజార్ షేక్ నిర్మిస్తున్నారు. ఎమ్ ఎల్ రాజా సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు శిరీష్ ప్రసాద్ ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. దర్శకుడు రాకీ శర్మన్ కుంభస్థలం సినిమాను విజువల్ వండర్‌గా ఈ మూవీని చిత్రీకరిస్తున్నారు.

## ‘ఘాటి’ దేశీ రాజుగా విక్రమ్ ప్రభు



క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ ‘ఘాటి’ గ్లింప్స్ లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్‌లో అందరినీ ఆశ్చర్యపరిచారు. అనుష్క పుట్టినరోజున విడుదలైన గ్లింప్స్ అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రాన్ని యు.వి. క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మిస్తున్నారు. ఇది బ్లాక్ బస్టర్ వేదం విజయం తర్వాత అనుష్క, క్రిష్ కాంబినేషన్ లో వస్తున్న రెండో సినిమా, అలాగే యు.వి. క్రియేషన్స్‌తో అనుష్క కు నాల్గవ చిత్రం. ఈ చిత్రంలో తమిళ స్టార్ విక్రమ్ ప్రభు దేశీ రాజు అనే లీడ్ క్యారెక్టర్ ని పోషిస్తున్నాడు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ అతని ఫస్ట్ లుక్, పాత్ర గ్లింప్స్ ని రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ అతన్ని ఫెరోషియస్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. గ్లింప్స్ లో దట్టమైన అడవులు, కఠినమైన ఘాట్ ప్రాంతాల గుండా పోలీసులు విక్రమ్‌ను వెంబడిస్తున్నట్లు ప్రజెంట్ చేశారు. తరువాత అతను గూండాలతో ఇంటెన్స్ యాక్షన్ సీన్ ప్యాక్డ్ గా వున్నాయి. విక్రమ్, అనుష్క తమ బైక్‌లను పక్కపక్కనే నడుపుతూ, ఒకరినొకరు చూసి నవ్వుతూ, వారి పాత్రల మధ్య పవర్ ఫుల్ కెమిస్ట్రీని సూచిస్తూ లైటర్ రొమాంటిక్ టచ్‌తో గ్లింప్స్ ముగుస్తుంది. గ్లింప్స్ హై-ఆక్టేన్ యాక్షన్‌ను ప్రామిస్ చేయడమే కాకుండా, ఒక అద్భుతమైన ప్రేమకథని కూడా చూపుతోంది. ఈ గ్లింప్స్ చాలా ఇంపాక్ట్ ఫుల్ గా వుంది.

## కాంటెంపరరీ ఇష్యూతో ‘సంతాన ప్రాప్తిరస్తు’

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా “సంతాన ప్రాప్తిరస్తు”. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా “ఏబీసీడీ” సినిమా, రాజ్ తరుణ్ తో “అహ నా పెళ్లంట” అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా తెరకెక్కుతోంది. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో హీరో విక్రాంత్, హీరోయిన్ చాందినీ ఆకట్టుకుంటున్నారు. పోస్టర్ లో ప్రెగ్నెన్సీ కిట్ ఉండటం ఆసక్తికరంగా ఉంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా “సంతాన ప్రాప్తిరస్తు” సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144